మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

శుక్రవారం 22 నవంబరు 2024 పేజీలు 8

- విలీన గ్రామాలలో తీవ్ర సమస్య
- టాంక్‌బండ్ ఆధునీకరణకు చర్యలు
- టెండర్ల స్టేజిలో ప్రగతి పనులు
- మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్



# మహబూబ్‌నగర్ అభివృద్ధికి ముందడుగు



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రమైన మహబూబ్‌నగర్ పట్టణం రోజురోజుకు పెరిగిపోతుంది. జనభా పెరిగి పోతుండడంతో ప్రజా అవసరాలు కూడా పెరిగాయి. ఈ మున్సిపాలిటిని సుందరంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన ప్రణాళికలు చేపట్టాం. మహబూబ్‌నగర్ అభివృద్ధికి ముందడుగు వేస్తున్నాం అని మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ తెలిపారు. సూర్య దినపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా ఇక్కడ ఆశించిన మేరకు మున్సిపాల్ అభివృద్ధి జరగలేదు అన్నారు. ముఖ్యంగా విలీన గ్రామాల్లో అనేక సమస్యలు తిష్ట వేశాయి అన్నారు.







రోజురోజుకు జనాభ పెరుగుతున్నందున వారికి మౌలిక సదుపాయాలు కల్పించాల్సి ఉంది. మహబూబ్‌నగర్ మున్సిపాల్ పరిధిలోని వివిధ వార్డులలో నీళ్ళు, వీధి దీపాలు, మురికి కాలువలు, రోడ్లు, సమస్య ఉంటుందన్నారు. వీటిని ఒక్కక్కటిగా పరిష్కరిస్తాము అని ఆయన తెలియజేశారు. కనీస సౌకర్యాలు కల్పించేందుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తాము అన్నారు. పట్టణ నడిబొడ్డున ఉన్న మినీ టాంక్‌బండ్ ప్రాంతాన్ని సుందరంగా తీర్చిదిద్దుతాము అని అన్నారు. అదే విధంగా ట్యాంక్‌బండ్‌తో పాటు శిల్పారామం, వంతెన నిర్మాణం పనులు పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటాము అని చెప్పారు. రాష్ట్ర అప్కారిశాఖామంత్రి జూపల్లి కృష్ణారావు, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సహకారంతో ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాము అని ఆనంద్ గౌడ్ తెలిపారు. కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు ప్రజల సహకారంతో మున్సిపాలిటి అభివృద్ధికి కృషి చేస్తాము అని చైర్మన్ అన్నారు.

# కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** నాగర్ కర్నూల్ మండలం ఎండబెట్ల గ్రామంలో మెప్మా ఆధ్వర్యంలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ గురువారం సందర్శించారు. రైతుల నుండి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వల గురించి కేంద్రాల నిర్వాహకులను జిల్లా కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతుల సౌకర్యార్థం కేంద్రంలో అందుబాటులో ఉంచిన సదుపాయాలను పరిశీలించారు. కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చిన రైతులను పలకరించి, కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని ఆరా తీశారు. రైతుల సౌకర్యార్థం కేంద్రాల్లో అన్ని సదుపాయాలను అందుబాటులో ఉంచాలని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. వరి ధాన్యం సన్న రకమా, దొడ్డ రాకమా అని గుర్తించే యంత్రంతో చేసే విధానాన్ని పరిశీలించారు. తేమశాతం పరిశీలించిన వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు తరలించేలా యేర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. గన్నీ బ్యాగుల కొరత నెలకొనకుండా చూడాలని, నిర్దేశిత మిల్లులకు వెంట వెంటనే ధాన్యం తరలింపు కోసం లారీలు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని హితవు పలికారు. రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ఆన్లైన్ లో టాబ్ ఎంట్రీలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఎక్కడ కూడా రైతులు ఇబ్బందులు పడకుండా అన్ని కేంద్రాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. సన్నాలకు ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ.2320 తో పాటు బోనస్ రూపేణా ప్రభుత్వం రూ.500 చొప్పున చెల్లించనుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. మద్దతు ధర బ్యాంకు ఖాతాలలో జమ అయిన అనంతరం బోనస్ డబ్బులు కూడా జమ అవుతాయని కలెక్టర్ రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ డిప్యూటీ తాసిల్దార్ రాఘవేందర్ రెడ్డి ప్యాక్స్ సీఈవో శ్రీనివాసులు రైతులు ఉన్నారు.

# ఎస్సీ ఎస్టీ మైనార్టీ కార్పొరేషన్ల రుణాలను వెంటనే గ్రౌడింగ్ చేయాలి

## - బ్యాంకర్ల సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా ఇప్పటికే మంజూరు అయిన రుణాలను పూర్తిస్థాయిలో గ్రౌండింగ్ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో గురువారం జిల్లాస్థాయి బ్యాంకర్ల సంప్రదింపుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ రుణాల గురించి మాట్లాడుతూ 2018-19లో స్వయం ఉపాధి కొరకు ఎస్సీ శాఖ ద్వారా మంజూరు అయిన 39 రుణాలను వేగంగా గ్రౌండింగ్ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గిరిజనులకు సంబంధించి ట్రైకార్ రుణాలను, మైనారిటీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన రుణాలను కూడా వేగంగా గ్రౌండింగ్ చేయాలని ఆదేశించారు. ఆయా శాఖల అధికారులు బ్యాంకర్లతో సమన్వయము చేసుకుంటూ ముందుకు వెళ్లాలని సూచించారు. కేంద్ర బీమా పథకాలైన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, సురక్ష బీమా యోజన పథకాలను ప్రజలందరికీ చేరువ చేయాలన్నారు. ఇవి చాలా ముఖ్యమైన పథకాలని, బ్యాంకర్లు అందరూ సీరియస్ గా ద్రుష్టి సారించాలని సూచించారు. ఆయా బ్యాంకుల్లో ఖాతాలు కలిగిన ప్రతిఒక్కరికి బీమా పథకాలని అమలు చేయాలన్నారు. ముఖ్యంగా ప్రైవేట్ బ్యాంకులలో ఈ బీమా అమలు చాలా తక్కువగా ఉందని, సంఖ్య పెంచాలన్నారు. ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ (పీఎంఈజీపీ) కింద నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించి, స్థిర ఆదాయం వచ్చే నూతన యూనిట్లను స్థాపించి ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేలా చూడాలని అన్నారు. నిర్దేశించిన లక్ష్యాల మేరకు ప్రాధాన్య రంగాలకు బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని సూచించారు. అన్ని వర్గాల్లో ఆర్థిక అక్షరాస్యత కల్పించాలి. సమాజంలోని అన్ని వర్గాల్లో ఆర్థిక అక్షరాస్యత కల్పించాల్సిన బాధ్యత బ్యాంకర్లపై ఉందని జిల్లా కలెక్టర్ అన్నారు. కాబట్టి అందరూ బ్యాంకర్లు సమాజంలో విభిన్న వర్గాల్లో ఆర్థిక అక్షరాస్యత కల్పించే దిశగా క్యాంపులను ఏర్పాటు చేయాలి అని సూచించారు. ప్రధానంగా ప్రభుత్వ కార్యాలయాలు, స్కూల్స్, కాలేజీలలో ఆర్థిక అక్షరాస్యత క్యాంపులను నిర్వహించాలని సూచించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి గోవింద నాయక్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మల్లిఖార్జున్, లీడ్ బ్యాంక్ మేనేజర్ కౌశల్ కిషోర్ పాండే, ఇండస్ట్రీస్ ప్రమోషన్ ఆఫీసర్ నగేష్, బ్యాంకర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన పాసింగ్ అవుట్ పరేడ్





**మహబూబ్‌నగర్ క్రైమ్ మేజర్‌న్యూస్:** జిల్లా పోలీసు శిక్షణా కేంద్రం జడ్చర్ల నందు ఎస్‌సిటి, పిసి పాసింగ్ ఔట్ పరేడ్ కి ముఖ్య అతిథిగా పాల్గొన్న కొత్తకోట శ్రీనివాస రెడ్డి, ఐపీఎస్ జిల్లా పోలీసు శిక్షణా కేంద్రం, జడ్చర్ల నందు 270 మంది ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కి చెందిన ఎస్‌సిటి, పిసి 9 నెలల ఇండక్షన్ ట్రైనింగ్ పూర్తి చేసుకున్న సందర్భంగా పాసింగ్ అవుట్ పరేడ్ ఘనంగా నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా కొత్తకో ట శ్రీనివాస రెడ్డి, ఐపీఎస్, విజిలెన్స్ %ఒ% ఎన్ఫోర్స్మెంట్ మరియు ఎక్స్ అఫిషియో ప్రిన్సిపాల్ సెక్రటరీ ఆఫ్ తెలంగాణ గవర్నమెంట్ హాజరయ్యా రు. ఈసందర్భంగా డిజిపి మాట్లాడుతూ ఈ పాసింగ్ అవుట్ పరేడ్ శిక్షణ, క్రమ శిక్షణా ప్రాముఖ్యతను ప్రతిబింబిస్తుంది. ఈ 9 నెలల కఠోర శిక్షణతో మీరు మంచి ప్రదర్శనని ఇచ్చారు, ఇంత మంచి శిక్షణ అందించి మిమ్మల్ని పూర్తి స్థాయి పోలీసుగా రూపొందించిన ఈ డిటిసి సిబ్బందికి నాయొక్క అభినందనలు, దేశ సేవ చేయడానికి ఇంత మంచి ఉత్తమ పౌరులను కన్న తల్లిదండ్రులు, మీరు వీరిని పోలీసు శాఖకు అప్పగించినందున మీకు నా అభినందనలు, ఒక చిన్న తప్పు చేసిన అది శాఖ మొత్తానికి ఆపాదించే ప్రమాదం ఉంతుంది, కాబట్టి ఒక రకంగా మన యొక్క విధులు బాధ్యతలు కత్తి మీద సామలాంటివన్నారు, ఇది నా 30 సంవత్సరాల అనుభవంతో గర్వంగా చెబుతున్నాను ఎందుకంటే ప్రజలకు తెలుసు మనం త్యాగాలు చేస్తున్నామని అన్నారు. ప్రజలు ప్రశాంతంగా రాత్రిపూట నిద్రపోవా లంటే మనం మేల్కొని పనిచేస్తున్నామని, వారు ప్రశాంతంగా పండుగలు ఉత్సవాలు జరుపుకోవాలని మనం మన ఇండ్లలో పండగలు పబ్బాలను పక్కనపెట్టి వాళ్ల యొక్క ప్రశాంతత కోసం పనిచేస్తున్నాం అందుకనే పోలీసు శాఖకు అంతటి గౌరవం వుందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఇంత చక్కగా నిర్వహించిన డిటిసి వైస్ ప్రిన్సిపల్ నరసింహులు డీజీపీకి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జోన్ 7 జోగులాంబ, డి ఐ జి ఎల్ ఎస్ చౌహాన్ ఐపీఎస్, జిల్లా ఎస్పీ డి జానకి, వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, ఐపీఎస్, డిటిసి ప్రిన్సిపాల్ రాములు, ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డిటిసి వైస్ ప్రిన్సిపల్ నర్సింలు, ఏ ఆర్ డి.ఎస్.పి శ్రీనివాస్, డి సి ఆర్ బి డి.ఎస్.పి రమణా రెడ్డి మరియు ఇతర పోలీసు ఉన్నత అధికారులు మరియు ఎస్ సి టి పీసీస్ పోలీసు కుటుంబసభ్యులు పాల్గొంటారు

## ఫుడ్ పాయిజాన్‌కు కారణమైన వారిని వెంటనే విధుల నుండి తొలగించాలి

**- పిడిఎస్‌యు అంబేద్కర్ యువజన సంఘం ఎమ్మార్పీఎస్ డివైఎఫ్ఐ**



**మాగనూరు మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో నిన్న జరిగిన మధ్యాహ్న భోజనం తిని 30 మంది విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ కావడం జరిగింది ఈ ఫుడ్ పాయిజన్ కారణమైనటువంటి వారిని విధుల నుండి బహిష్కరించాల్సిందిగా విద్యార్థులకు మెరుగైనటువంటి వైద్యం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది అని విద్యార్థి యువజన కుల సంఘాలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు గోవిందు వెంకటేష్ గోవిందు రాజు రాఘవేంద్ర శ్రీను గణేష్ నగేష్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు



**మక్తల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ఖో ఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి ఆదేశాల మేరకు, మండల పరిధిలోని కర్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిడి బి. రూప ఇంచార్జ్ ఆధ్వర్యంలోఈ నెల 13 నుండి 22 వరకు పది రోజులపాటు జరుగుతున్న తెలంగాణ 43వ జాతీయ జూనియర్ బాలబాలికల ఖో ఖో శిక్షణ శిబిరాన్ని, ఈ నెల 21న సాయంకాలము 5 గంటలకు మక్తల్ రిటైర్మెంట్ యూనియన్ ప్రధాన కార్యదర్శి రిటైర్డ్ జిహెచ్ఎం బి. భాస్కర్, రాష్ట్ర నిర్వహణ కార్యదర్శి సూర్య ప్రకాష్, ఉపాధ్యక్షురాలు అరుణ, కోశాధికారి సిద్ధి లింగయ్య విచ్చేసి శిక్షణ శిబిరాన్ని సందర్శించి, తెలంగాణ ఖో ఖో జాతీయ బాలబాలికల జట్ల క్రీడాకారులను, అభినందిస్తూ వారు మాట్లాడరు. శిబిరానికి ఖర్చు దాదాపు రెండు లక్షల యాభై వేలు ఖర్చు అవుతుందని దాతలు ముందుకొచ్చి ఆర్థిక సహకారం అందించాలని పాల్గొన్న అతిథులకు ధన్యవాదములు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారిణులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## సదర్ ఉత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం



**మక్తల్ మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రంలో ఈనెల 25న ప్రతిష్టాత్మకంగా జరగనున్న సదర్ ఉత్సవాల్లో పాల్గొనాల్సిందిగా మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా బృందం ఆహ్వానించింది. ఎమ్మెల్యే నివాస గృహంలో కలిసి, ఆయనను శాలువాతో సత్కరించి, 25 న సాయంత్రం జిల్లా కేంద్రంలో జరిగే ఉత్సవాలకు హజరు కావాలని కోరారు. ఈ సందర్భంగా యాదల సంఘం నేతలు మాట్లాడుతూ... సదర్ ఉత్సవాలను అధికారికంగా నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకోవడం హర్షించ దగిన విషయం అన్నారు. జిల్లా లోని ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు, అధికారులు ఉత్సవాల్లో పాల్గొంటారని, జిల్లా వ్యాప్తంగా ఉన్న యాదవ కుటుంబ సభ్యులు అందరూ 25 న జిల్లా కేంద్రానికి తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు బాలప్ప యాదవ్, కన్వీనర్ రఘువీర్ యాదవ్, మఖ్తల్ నియోజకవర్గ అధ్యక్షుడు నర్సిములు యాదవ్ వనయకుంట, నగేశ్ యాదవ్ పంచలింగాల, గోపాల్ యాదవ్, రాజు యాదవ్, చిన్నన్న యాదవ్, క్రిష్ణ యాదవ్, రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## చిత్రలేఖనం పోటీల్లో విజేతకు బహుమతి ప్రధానం

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని 57వ జిల్లా గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా జరిగిన చిత్రలేఖనం పోటీల్లో విశ్వ భారతి టెక్నో ప్లే స్కూల్ లో 5 వ తరగతి చదువుతున్న విద్యార్థిని సాహితీ ప్రియ తృతీయ స్థానంలో నిలిచింది. గురువారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు విద్యార్థి సాహితీ ప్రియకు గ్రంథాలయ కార్యాలయంలో మూడో బహుమతిగా మెమొంటో సర్టిఫికెట్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ అసిస్టెంట్ భాను ప్రకాష్, గ్రంథాలయ అధికారి రామాంజనేయులు, శ్రీకాంత్, గోపాల్ తదితరులు ఉన్నారు.

# అనుమతులు తీసుకోమ్...?

**- అక్రమ వెంచర్లను ఏర్పాటు చేస్తాం ! - డబల్ రిజిస్ట్రేషన్‌లతో డబ్బులు దండుకుంటాం**
**- బిఆర్ఎస్ నేత చేస్తున్న మోసాలకు బలైపోతున్న ప్రజలు**
**- అధికారుల కనుసన్నలోనే తొలగించిన ప్లాట్ల రాళ్ళను మళ్లీ పాతిన వైనం**
**- అక్రమ వెంచర్లను ప్రోత్సహిస్తున్న అధికారులు - భారీగా ముడుపులు తీసుకున్నారని ఆరోపణలు**
**- అనుమతులు లేవని తెలిసిన చర్యలు తీసుకోవడంలో విఫలం**



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని కుర్మిద్ద రోడ్డులో గల సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ సమీపంలో ఉన్న సర్వే నెంబర్ 746/ఈ/1లో బిఆర్ఎస్ నేత, కౌన్సిలర్ భర్త నాలుగు ఎకరాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన వెంచర్ లో గత నాలుగు నెలల క్రితం మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారి అనుమతులు లేవని నిర్ధారించి వెంచర్ లో ఉన్న ప్లాట్ల రాళ్లను తొలగించిన విషయం అందరికీ తెలిసిందే. గతంలో ఉన్న కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారి ఇక్కడి నుండి బదిలీపై వెళ్లడంతో నూతనంగా బదిలీపై వచ్చిన కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారితో సదరు నేత కుమ్మక్కయ్యారని ఆరోపణలు వినిపిస్తున్నాయి, అధికారుల కను సన్నల్లోనే అక్రమ వెంచర్ లో తొలగించిన ప్లాట్ల రాళ్ళను సదరు నేత రాత్రికి రాత్రే మళ్లీ ప్లాట్ల రాలను పాతి హో" అనిపించుకున్నాడు, అక్రమ వెంచర్ ఏర్పాటు చేయడమే కాకుండా డబల్ రిజిస్ట్రేషన్ల తో పేద, అమాయక ప్రజలను మోసం చేయడం సదరు నేతకు వెన్నతో పెట్టిన విద్య అని చెప్పవచ్చు, అక్రమ వెంచర్ లొ మళ్లీ ప్లాట్ల రాళ్లను పాతడానికి అధికారులు భారీగా ముడుపులు తీసుకున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి, అక్రమ వెంచర్లను అరికట్టాల్సిన అధికారులే అక్రమాలను ప్రోత్సహించడంపై తెర వెనుక ఎవరు నడిపిస్తున్నారు అనే చర్చ కల్వకుర్తిలో జోరుగా సాగుతుంది, అక్రమాలకు తావు లేకుండా సక్రమంగా విధులు నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నప్పటికీ తీరు మారకపోవడం శోచనీయం, అక్రమ వెంచర్ అని టౌన్ ప్లానింగ్ అధికారికి, కమీషనర్ కు తెలిసిన చర్యలు తీసుకోకపోవడంలో జాప్యం చేయడం పై పలు అనుమానాలును ప్రజల వ్యక్తం చేస్తున్నారు, ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ కు చరవాణలో సూర్య ప్రతినిధి సంప్రదించగా అందుబాటులోకి రాలేదు, అక్రమ వెంచర్లపై మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకుంటారా లేదా అనే దానిపై వేచి చూద్దాం.

## మాగనూరు ఘటనపై విచారణ చేపట్టిన జిల్లా కలెక్టర్



**మాగనూరు మేజర్ న్యూస్ :** మాగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం మధ్యాహ్న భోజనం కలుషితమై విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటనపై గురువారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. మాగనూరు జెడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించిన కలెక్టర్ ఆ పాఠశాల వంట గదిని, స్టోర్ రూంను, వంటకు వినియోగించే బియ్యాన్ని, స్టోర్ రూం లోని నిత్యావసరాల సరకులను పరిశీలించారు. బుధవారం జరిగిన సంఘటన గురించి పాఠశాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. ఇకపై ప్రతిరోజు మధ్యాహ్న భోజనాన్ని పాఠశాల హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు పరిశీలించి, రుచి చూసిన తర్వాతే విద్యార్థులకు వడ్డించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బుధవారం జరిగిన సంఘటనలో 17 మంది విద్యార్థులకు వాంతులతో అస్వస్థత కలిగిందని, హుటాహుటిన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ సలహాతో మక్తల్ కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించి, మెరుగైన వైద్యం కోసం మహబూబ్ నగర్ జనరల్ ఆసుపత్రికి పంపినట్లు తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్, ఆసుపత్రి సూపరింటిండెంట్ కు సమాచారం అందించి విద్యార్థుల యోగక్షేమాలు తెలుసుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం విద్యార్థులు కోలుకుంటున్నారని, వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, క్షేమంగా ఉన్నారని కలెక్టర్ వెల్లడించారు. బుధవారం నాటి ఘటనలో బాధ్యులైన పాఠశాల హెచ్.ఎం ను సస్పెండ్ చేస్తూ,వంట ఏజెన్సీని రద్దు చేసి ఇతర ఏజెన్సీకి అప్పగిస్తున్నట్లు ఆమె తెలిపారు. అయితే వంట ఏజెన్సీ పై గతంలో కూడా ఆరోపణలు ఉన్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఫిర్యాదు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఇక నుంచి ప్రతీ పాఠశాలలో టెస్టింగ్( నాణ్యత పరిశీలన) కమిటీని ఏర్పాటు చేసి మధ్యాహ్న భోజనం నాణ్యతగా ఉండేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. పాఠశాలలో బియ్యాన్ని , మార్కెట్ నుండి వచ్చే కూరగాయలు, కోడిగుడ్లు, పరిశీలించి పాఠశాలకు తీసుకురావాలని సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా పాఠశాలల హెడ్మాస్టర్లు, వంట ఏజెన్సీలు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ ఆదేశించారు. మాగనూరు కలుషిత ఆహారం ఘటన తాలూకు విచారణ నివేదికను సిద్ధం చేసిన కలెక్టర్ ఆ నివేదికను సీఎం కార్యాలయానికి సమర్పించనున్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణి చేసిన నియోజక వర్గ ఇన్చార్జి తిరుపతి రెడ్డి



**మద్దూరు మేజర్ న్యూస్ :** ఉమ్మడి మద్దూరు మండల పరిధిలోని కొత్త పల్లి మండలంలో 43 చెక్కులను నియోజక వర్గ ఇన్చార్జి తిరుపతి రెడ్డి పంపిణి చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెళ్లి చేసిన నిరుపేద కుటుంబాల మహిళలకు లక్ష రూపాయలు ఎంతో ఆసరగా ఉంటూదన్నారు, కార్యక్రమంలో నాయకులు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వార్ల విజయ్ కుమార్ మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్ది భీములు, పీఎసిస్ చైర్మన్ గూళ్ళ నర్సింలు, కే తిరుపతిరెడ్డి, మహేందర్ రెడ్డి,లక్ష్మీనారాయణ రెడ్డి, రమేష్ రెడ్డి, చెన్నప్ప, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్, నిడ్జింత విజయ్, తిమ్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల లబ్ధిదారులు, ఆర్ఐ మధు తదితరులు పాల్గొన్నారు, అనంతరం మద్దూరు మండలంలో వివిధ శుభకార్యాలకు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో వీరేష్ గౌడ్, జంగం బాబు, సంజీవ్, బాలరాజ్, పెద్దమల్లు, చిన్న మల్లు రఘు,రవి,తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం : దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



**మదనాపురం మేజర్ న్యూస్** :మండల కేంద్రంలో కాంగ్రెస్? ప్రభుత్వం వచ్చి ఏడాది అవుతున్న సందర్భంగా ఇందిరా మహిళాశక్తి విజయోత్సవ సంబరాలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ.. బీఆర్?ఎస్? పాలకుల నిర్వాకం వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్న, గత బీఆర్ఎస్ పాలకులు రాష్ట్రాన్ని 7 లక్షల 50 వేల కోట్ల అప్పుల్లో ముంచి చిప్ప చేతికిచ్చిన ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుకుంటూ ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామన్నారు. తమ ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేస్తూ ప్రణాళిక ప్రకారం హామీలను నెరవేరుస్తోందన్నారు. గత ప్రభుత్వం ఎప్పుడూ గడీల మధ్య ఉండి పాలన చేసిందని విమర్శించారు. ఈ ప్రభుత్వం ప్రజా పాలన చేస్తుందని అన్నారు. మదనపురం మండల కేంద్రంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు స్థానిక నాయకులు అధికారులతో కలిసి చెక్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ చైర్మన్ పల్లెపాగ ప్రశాంత్, సి డి సి చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పద్మావతి వెంకటనారాయణ, ఎమ్మార్వో, ఎంపీడీవో, ఏపీఎం, మార్కెట్ డైరెక్టర్లు, మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు కాంగ్రెస్ నాయకులుమహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలి : ఏవో నీతి రెడ్డి



**బిజినపల్లి మేజర్ న్యూస్:** ప్రభుత్వం గ్రామాల్లో రైతు లు పండించిన వరిధాన్యం కొనుగోలు చేపట్టేందుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని వాటిని వినియోగించుకోవాలని ఏవో నీతి రెడ్డి కోరారు. మండలంలోని ఖానాపూర్లో గురువారం పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. రైతులు కొనుగోలు కేంద్రానికి దాన్యం తెచ్చే ముందు విదిగా తేమ శాతం 14 కన్నా తక్కువ ఉండేలా చూసుకోవాలని సూచించారు. రైతులకు అవసరమైన గన్నీ బ్యాగులను పీఏసీఎస్ సిబ్బంది ద్వారా తీసుకొని దాన్యం బ్యాగల్లో నింపి తూకు వేయించుకోవాలని తెలిపారు. సన్నరకం వడ్లకు రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధరతో పాటు రూ.5 వందల బోనస్ ఇస్తుందని సద్వి నియోగం చేసుకోవాలని తెలిపారు. ఆమె వెంట మాజీ ఎంపీటీసీ సభ్యులు దారెడ్డి రఘుమారెడ్డి, వంగ రామన్ గౌడ్, జిల్లా మత్స్యకార సహకార సంఘం డైరెక్టర్ మస్కూరి బంగారయ్య, దారెడ్డి కొండారెడ్డి, బోనమోని వెంకటయ్య, ఆంజనేయులు, బాలపీరు. వెంకట్ రెడ్డి, బాలరాజు, పదుమ శ్రీను, ఏఈఓ విష్ణు తదితరులు ఉన్నారు.

## మన ఊరు మన బాధ్యత మన రక్షణ అవగాహన సదస్సు



**అమ్రాబాద్ మేజర్ న్యూస్ :** ఈరోజు అమ్రాబాద్ మండల కేంద్రంలో అమ్రాబాద్ సీఐ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో వ్యాపారస్తులకు పోలీసులకు సమన్వయంగా ఒక సభ ఏర్పాటు జరిగింది అది నిఘా యంత్రం కెమెరాలను అమర్చుట గురించి ఒక సదస్సు ఏర్పాటు చేసుకొని అందులో వ్యాపారస్తులకు ఒక సూచన సిఐ శంకర్ నాయక్ చెప్పడం జరిగింది మన ఇల్లు చక్కదిద్దుకోవాలి అది మన ఊరు చక్కదిద్దుకోవాలి అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఎవరో వస్తారు ఎవరో చేస్తారు మనమే దానిని చేసుకోవాలి అనే ఉద్దేశంతో ప్రతి షాప్ కు ఒక సీసీ కెమెరా అమర్చుకోవాలి మన అమ్రాబాద్ గ్రామంలో ప్రధాన చౌరస్తాలలో విద్యా సంస్థల దగ్గర ప్రభుత్వ ఆస్తుల దగ్గర ఎక్కడైతే అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయో ఎవరైనా గంజాయి లేదా త్రిబుల్ రైడింగ్ డ్రింక్ అండ్ డ్రైవ్ చిన్న పిల్లలకు వాహనాలు ఇచ్చినట్లయితే కఠిన చర్యలు తీసుకోబడతాయని ఆయన చెప్పడం జరిగింది ఇలాంటి కార్యక్రమానికి గ్రామంలో ఉన్న వ్యాపారస్తులు అందరు కూడా దీనికి సహకరిస్తాము గ్రామ పెద్దలు ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో అమ్రాబాద్ ఎస్ఐ ప్రదేశాలను గుర్తించి అక్కడ సీసీ కెమెరాలు అమర్చుకోవాలని చెప్పారు.

## తహసీల్దార్ కార్యాలయంలో పాము కలకలం



**ఊర్కొండ, మేజర్న్యూస్ :** మండల కేంద్రంలోని తహసీలార్ కార్యాలయం లో గురువారం పాము కలకలం రేపిన సంఘటన చోటుచేసుకుంది. తహశీ ల్దార్ కార్యాలయం సిబ్బం ది తెలిపిన వివరాల ప్రకా రం కార్యాలయం తాళాలు తీసి ఊడ్చే ప్రయత్నం చేస్తుండగా పాము కనిపించిందని అన్నారు. దాంతో భయపడి తోటి ఉద్యోగుల కు తెలియజేయగా వారు వచ్చి రికార్డులను బయటపెట్టి పామును వేతకగా పాము గదిలో ఉన్న రంధ్రాల్లో వెళ్లిందని అన్నారు. దాంతో సిబ్బంది భయంభయంగా విధులు నిర్వహించినట్లు వారు పేర్కొన్నారు.

## జిల్లా స్థాయి చెకుముకి పోటీలకు విద్యార్థులు



**ఊర్కొండ, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని వేంకట బాల్ రామయ్య పాఠశాల విద్యార్థులు మండల కేంద్రంలో నిర్వహించిన మండల స్థాయి చెకుముకి పోటీల్లో పాల్గొని జిల్లా స్థాయికి ఎంపిక కావడంతో ఆ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల ని అభినందించారు. ఎంపికైన వారిలో శ్రీ హర్షిత 9వ,తరగతి, వర్షిత్ గుప్తా 8వ, తరగతి ఎంపికయ్యారు. ఎంపిక పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ జార్జ్, వైస్ ప్రిన్సిపాల్ రామ్ అభినందించారు. విద్యార్థులు జిల్లా స్థాయిలోను మరింత ఉన్నతమైన ప్రతిభ కనబరిచి విజయం సాధించాలని వారు సూచించారు. కార్యక్రమంలో సైన్సు ఉపాధ్యాయులు మల్లేష్, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## మత్స్యకారుల అభివృద్ధి కృషి : ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి





**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** మత్స్యకారుల అన్నివిధాల అభివృద్ధికి కృషి చేస్తానని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. గురువారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని తెలుగు పేట శివాలయం ఆవరణలో గద్వాల మత్స్యకారుల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ మత్స్య కార్య దినోత్సవ సందర్భంగా తెలుగు ముదిరాజ్ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరై తెలుగు ముదిరాజ్ జెండా ను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే కి తెలుగు ముదిరాజ్ సంఘం నాయకులు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగు ముదిరాజ్ సోదరులు లందరికీ ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మత్స్యకారులకు వృత్తిపరమైన వారికి అన్ని రకాల సౌకర్యాలు ప్రభుత్వము కల్పించాలని అన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో మత్స్యకారుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, వారి సమస్యలను త్వరగా పరిష్కరించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. మత్స్యకారులకు ఏలాంటి ఇబ్బంది ఉన్నా తమ దృష్టికి తీసుకొస్తే ప్రత్యేకంగా నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, కౌన్సిలర్స్ దౌలు, టి. శ్రీను, నరహరి గౌడ్ రిజ్వాన్, నాయకులు గోవిందు సతీష్ వంట భాస్కర్, దౌలన్న లక్ష్మన్న, కురుమన్న, మధు హనుమంతు, ఆంజనేయులు, కొత్త గణేష్ పరశురాముడు, చందు, పాండు, హరి, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## 100 శాతం సబ్సిడీ పై ఉచిత చేప పిల్లల పంపిణీ -జిల్లా మత్స్య శాఖ అధికారిని డాక్టర్. రజినీ



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న 100 శాతం ఉచిత చేప పిల్లల పంపిణీ నాగర్ కర్నూల్ మండలం లోని 18 గ్రామాల మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల కీ వంద శాతం రాయితీ పై నాలుగు లక్షల చేప పిల్లల పంపిణీ జిల్లా మత్స్యశాఖ అధికారిని డాక్టర్ రజిని అందజేశారు. ఈ సందర్భంగా %ూణ% రజినీ మాట్లాడుతూ మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలకీ మంచి నాణ్యమైన ఉచిత చేప పిల్లల పంపిణీ నిర్వహిస్తున్నామని మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల సభ్యులు అభివృద్ధి పరంగా ఎదగాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. చేప పిల్లల పంపిణీ లో చేప పిల్లల సైజ్ ప్రభుత్వ నిబంధనల ప్రకారం అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల మండల అధ్యక్షుడు గూళ్ళ హరికృష్ణ ముదిరాజ్, మత్స్య శాఖ కార్యాలయం సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ అచ్చన్న సార్, రిషి, వెంకటేష్, గన్యాగుల మహేష్, తిరుపతయ్య, రాములు, వెంకటయ్య, నిరంజన్, వెంకటస్వామి,రాజు, రాజేష్,మస్తాన్, శివ, పర్వతాలు, భాస్కర్, శోభన్ , అశోక్, బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల సాధనకై మత్స్యకారులు ఏకతాటిపై నిలవాలి

### - మండల ముదిరాజ్ మహసభ అధ్యక్షులు కొండమోని సత్యం ముదిరాజ్



**లింగాల మేజర్ న్యూస్ :** అన్ని రంగాలలో వెనుకబడి ఉన్న మత్స్యకారుల సమస్యల సాధనకై అందరూ ఏకతాటిపై నిలవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని మండల ముదిరాజ్ మహసభ అధ్యక్షులు కొండమోని సత్యం ముదిరాజ్ అన్నారు. గురువారం ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం పురస్కరించుకొని వివిధ గ్రామాలకు చెందిన మత్స్యకారులు లింగాలలో ర్యాలీ నిర్వహించిన అనంతరం బస్టాండ్ లో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఆయన మాట్లాడుతూ చేపల వృత్తి సంరక్షణకు, మత్స్య సంపదను పెంపొందించేందుకు ప్రతియేటా నవంబర్ 21న ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని జరుపు కుంటున్నట్లు వెల్లడించారు. ప్రపంచ వ్యాప్తంగా మత్స్య సంపదపై ఆధారపడిన కోట్లాదిమంది గంగపుత్రుల జీవనోపాధికి ఊతం ఇచ్చేందుకు ఈ దినోత్సవం దోహదపడుతుందని అన్నారు. వృత్తినే నమ్ముకొని జీవిస్తున్న మత్స్యకారులు తమ వృత్తిలో నైపుణ్యం సాధించినప్పుడే ప్రమాదాలను నివారించి మనుగడ సాధించవచ్చునని అన్నారు. మత్స్యకారుల అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వసతులను సద్వినియోగ పరుచుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని అన్నారు. వృత్తి ప్రాముఖ్యత, స్థిరమైన ఫిషింగ్ పద్ధతులు, వృత్తిలో మెలుకువలు నేర్చుకునే విధంగా ప్రోత్సహిస్తూ, ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి చేరే విధంగా అవగాహన కల్పించాల్సిన బాధ్యత సొసైటీ సభ్యులపై ఉందన్నారు. వ్యవసాయదారులకు ఇస్తున్న ఐదు లక్షల బీమా మాదిరిగానే సాధారణంగా మృతి చెందిన మత్స్యకారులకు కూడా ప్రమాదభీమా వర్తింప చేయాలని అన్నారు. ముదిరాజ్ లను బీసీ–డీ నుండి బిసి –ఏ గ్రూప్ ల చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు లింగస్వామి, మండల కార్యదర్శి సలేశ్వరం, ఉపాధ్యక్షులు గుడి శ్రీను, వెంకటయ్య, లక్ష్మయ్య, ఆంజనేయులు, నిరంజన్, గడ్డి పోగుల శివ, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## హెరిటేజ్ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం



**మహమ్మదాబాద్ మేజర్న్యూస్:** రైతులు వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమను అభివృద్ధి చేసుకోవాలని హెరిటేజ్ వెటరినరీ డాక్టర్ పవన్ కుమార్ తెలిపారు. గురువారం మండల పరిధిలోని మంగంపేట గ్రామంలో హెరిటేజ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు వ్యవసాయంతో పాటు పాడి పశువులను అభివృద్ధి చేసుకోవాలని, అలాగే పశువులకు వచ్చే వ్యాధుల పట్ల అప్రమంతంగా ఉండాలని సూచించారు. పశువుల ఆరోగ్యం కోసం హెరిటేజ్ డైరీ ద్వారా అన్ని రకాల వ్యాధులకు మందులు ఉచితంగా ఇస్తూ నివారణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ ఉచిత పశు వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. నులిపురుగుల నిర్మూలన యొక్క ప్రాముఖ్యత , వంధ్యత్వంలో ఖనిజ మిశ్రమం ఉపయోగం, పాలల్లో కొవ్వు మరియు ఎస్ఎన్ఎఫ్ కోసం సమతుల్య దానా తాము సూచించిన మోతాదులో వాడాలని తెలిపారు. పశువులకు ఇన్సూరెన్సు తప్పక చేయించుకోవాలని సుచించారు. అనంతరం ఉచితంగా మందులను పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పవన్ కుమార్, హెరిటేజ్ నంచర్ల డైరీ మేనేజర్ హాజి శరీఫ్ ,సూపర్ వైజర్ చిన్నయ్య , పాల సేకరణ ప్రతినిథి నరసింహారెడ్డి, మరియు పాడి రైతులు పాల్గొన్నారు.

## కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలి

### : అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు



**వనపర్తి ప్రతినిధి మేజర్న్యూస్:** సేకరించిన వరి ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. గురువారం వనపర్తి మండల పరిధిలోనీ అంకుర్, ఘనపూర్ పరిధిలోని షాపూర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ సందర్శించారు. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు నాణ్యమైన ధాన్యం అందించాల్సి ఉంటుందని అందువల్ల నిబంధనల ప్రకారం వరి ధాన్యం తేమ, తాలు, చెత్త లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఈ విషయంలో వ్యవసాయ విస్తీర్ణాధికారు లు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. సేకరించిన ధాన్యాన్ని నిర్దేశించిన మిల్లులకు ఎప్పటికప్పుడు తరలించాలని అదేవిధంగా ఆన్లైన్ లో నమోదు చేయాలని నిర్వాహకులను ఆదేశించారు.

## క్రీడా స్ఫూర్తితో ఆడి విజేతలు నిలవాలి డివైఎస్ఓ శ్రీనివాస్



**మహబూబ్‌నగర్ స్పోర్ట్స్ మేజర్‌న్యూస్:** ఈనెల 23వ తేదీ నుండి 24వ తేదీ వరకు మసాయి పేట్ మెదక్ జిల్లాలో జరుగబోయే రాష్ట్ర సాయి సబ్ జూనియర్స్ సాఫ్ట్ బాల్ ఉమ్మడి జిల్లా బాలుర జట్టుకు స్టేడియం గ్రౌండ్, మహబూబ్ నగర్ లో ఎంపికలు నిర్వహించారు. ఈ ఎంపికలకు ముఖ్య అతిధిగా డి వై ఎస్ ఓ శ్రీనివాస్ హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకుని మాట్లాడుతూ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడా స్ఫూర్తితో విజేతలుగా నిలవాలని సూచించారు. క్రమశిక్షణతో మెలగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాఫ్ట్ బాల్ శిక్షకుడు సాధిక్ అలీ, ఆనంద్ కుమార్, సుగుణ, రాఘవేందర్, నాగరాజు, నాగమణి, మేరిపుష్ప, ఉమాపతిరెడ్డి, రామ్ మోహ కొను. జగన్ మరియు కపిల్ పాల్గొన్నారు.

## ఆలయాలలో పూజలు చేసిన మైనంపల్లి కుటుంబం



**అలంపూర్ మేజర్ న్యూస్:** ఐదో శక్తి పీఠం శ్రీ జోగులాంబ, బాల బ్రహ్మేశ్వర స్వామి, ఆలయాలను మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, వారి కుమారుడు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, ఉభయ ఆలయాలను దర్శించుకున్నారు. అంతకుముందు వీరికి దేవస్థానం అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ముందుగా బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో అభిషేకం జోగులాంబ దేవి అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన పూజలు చేశారు. ఆలయాల విశిష్టతల గురించి ఆలయ అర్చకులు వారికి వివరించారు. తెలంగాణ రాష్ట్రంలోనే ఏకైక శక్తి పీఠంగా అల్లంపూర్ పుణ్యక్షేత్రంలో వీరాజీలుతున్న జోగులాంబ దేవి అమ్మవారి ఆలయాలను అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆలయాల అభివృద్ధిపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ఆలయాల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించేటట్లు చూస్తానని అన్నారు . వీరి వెంట కాంగ్రెస్ కార్యకర్తలు నరసింహ, ఎల్లన్న ,డేరన్, తదితరులు ఉన్నారు.

## మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్



**అలంపూర్ మేజర్ న్యూస్ :** అలంపూర్ పట్టణ కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ హరి జనవాడ పాఠశాల లో మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ ౼2024 నిర్వహించడం మండల విద్యాధికారి అశోక్ కుమార్ తెలిపారు. ఈ టాలెంట్ టెస్ట్ లో మండలంలోని ఉన్నత పాఠశాలల నుండి 12 గ్రూపులు పాల్గొనడం జరిగిందన్నారు. మండల స్థాయి చెక్కిముకి టాలెంట్ టెస్ట్ లో టాపర్ గా నిలిచిన పాఠశాలలు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల అలంపూర్ (ఇంగ్లీష్ మీడియం), జడ్.పి.హెచ్.ఎస్ లింగన్వాయి(తెలుగు మీడియం), గురుదేవ ఇంగ్లీష్ మీడియం ప్రైవేట్ పాఠశాలలు టాపర్గా నిలిచాయని మండల విద్యాధికారి అన్నారు. పై విజేతలకు ఈనెల 28వ తేదీన గద్వాల లో జరిగే జిల్లాస్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎం బాలాజీ కృష్ణకుమార్, జెడ్‌పిహెచ్ఎస్ హరిజనవాడ పాఠశాల జిహెచ్ఎం అమరేందర్ రెడ్డి, ఉపాధ్యాయుడు మాబు సాబ్, క్యాతూర్ పిడి రాజు, బుక్కాపూర్ పిఈటి దేవేందర్, న్యూ ప్లాట్స్ పి .ఈ .టి. బలగం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలను తనిఖీ చేసిన మండల విద్యాశాఖ అధికారి రవీంద్ర బాబు



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ప్రాథమికోన్నత పాఠశాల భీంపురం మరియు ప్రాథమిక పాఠశాల ఎనుములోనిపల్లి పాఠశాలలను మండల విద్యాశాఖ అధికారి రవీంద్ర బాబు సందర్శించడం జరిగింది. సందర్శనలో భాగంగా మధ్యాహ్న భోజన పరిశీలన మరియు పాఠశాల రికార్డుల పరిశీలన మరియు విద్యార్థుల సామర్థ్యాల పరిశీలన మొదలగు వాటిని చూడడం జరిగింది. అలాగే విద్యార్థులు ఎలా చదువుతున్నారు వారి సామర్థ్యాలు ఎలా ఉన్నాయో అని తెలుసుకొని విద్యాశాఖ అధికారి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

# విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన పౌష్టికాహారం అందించాలి

### - అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ బాదావత్ సంతోష్



**వెల్దండ. మేజర్ న్యూస్ :** విద్యార్థులకు రుచికరమైన పౌష్టిక ఆహారం అందించాలి నాగర్కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని 2వ అంగన్వాడీ కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి అంగన్వాడి పిల్లల అభ్యాసన సామర్థ్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లాలోని అన్ని అంగన్వాడి కేంద్రాలను తప్పనిసరిగా ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఖచ్చితంగా నిర్వహించాలని సూచించారు. 3 సంవత్సరాలలోపు పిల్లలందరికీ బాలామృతంతో పాటు మంచి పౌష్టికాహారం అందజేసి వారి ఎదుగుదల ను ఎప్పటికప్పుడు గమనిస్తుండాలని సూచించారు. విద్యార్థుల రికార్డులను కలెక్టర్ పరిశీలించారు. ఇంకనూ ఏమైనా మౌలిక సదుపాయాలు అవసరం ఉన్నాయా అని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. బోధనా సిబ్బంది హాజరును. విద్యార్థులను పలుకరించి వారికిఅందిస్తున్న. భోజన. వసతి సదుపాయాలు. రోజువారీ దినచర్య గురించి ఆరా తీశారు. పప్పు గుడ్లు బియ్యం నాణ్యతను పరిశీలించి. సకాలంలో సరుకులు అందేలా కాంట్రాక్టర్ కు ముందస్తు సమాచారం అందించి. విద్యార్థులకు అందించేందుకు సరైన సమయానికినాణ్యమైనసరుకులు అందేలా చర్యలు చేపట్టాలని అంగన్వాడి సూపర్వైజర్ ను కలెక్టర్ ఆదేశించారు.విద్యార్థులకు ప్రతిరోజు. అంగన్వాడికి వచ్చే విద్యార్థులు ఎంతమంది ఉన్నారు. బాలింతలకు అంగన్వాడి కేంద్రంలోనే పాలు. ఉడకబెట్టిన గుడ్లను అందిస్తున్నారా లేదా అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇంటికి సరుకులు అందచేయకూడదని. కేంద్రానికి వచ్చిన బాలింతలకు అంగన్వాడి కేంద్రంలోని అందించాలని సూచించారు. అంగన్వాడి కేంద్రంలో విద్యార్థుల బరువు, ఎత్తు వివరాలను సైతం అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంటా కల్వకుర్తి ఆర్డీవో శ్రీను, వెల్దండ తహసిల్దార్ కార్తీక్ కుమార్. అంగన్వాడీ సూపర్వైజర్ శ్రీమతి. అంగన్వాడీ టీచర్ మాసమ్మ. వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

# మత్స్యకారుల జీవితాలను అభివృద్ధి చేసే లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేయాలి

### - ప్రపంచ మత్స్య పారిశ్రామిక దినోత్సవ వేడుకలో సంద రంగస్వామి



**కొత్తకోట మేజర్ న్యూస్ :** ప్రపంచ మత్స్య పారిశ్రామిక దినోత్సవం పురస్కరించుకుని కొత్తకోట మున్సిపల్ పట్టణ కేంద్రంలోని మత్స్యకర భవనం ముందు సంఘం అధ్యక్షులు సంద రంగస్వామి జెండా ఎగరవేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారుల జీవితాలను 'అభివృద్ధి' చేసే లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సామాజిక, మౌలిక సదుపాయాలు వంటిసమస్యలై పరిష్కరించే విధంగా కృషి చేయాలన్నారు. మత్స్యకారులకు ఉచితంగా చేపల పంపిణీ సబ్సిడీతోపాటు మరిన్ని వాహనాలు వచ్చేందుకు పనిచేదమన్నారు. సంఘం సభ్యులు నాయకులు ఐక్యంగా ఉండి రాజకీయంగా ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా సంఘం అభివృద్ధి, మత్స్య కారుల సంక్షేమానికి ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలను గూర్చి వివరించారు. అంతేకాకుండా మండలంలోని వివిధ గ్రామాల ముదిరాజ్ మత్స్యకారుల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మత్స్యకారుల జెండా ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సందరంగ స్వామి, సంద మన్యం కొండ, ధన్వాడ పెద్దమన్నెం, అమ్మ పల్లె పెద్ద రాములు , మందడి సుదర్శన్, మందడి జగ్గన్న, మందడి బలరాం, నందిమల్ల నాగన్న, నందిమల్ల దస్తగిరి, దాసరి ఆంజనేయులు, సంద వెంకటేష్ , దారమోని రాములు , సంద రంగన్న, వివిధ గ్రామాల మత్స్యకార సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు

### - స్వామి వారి అలంకారం తొలగింపు - 15 రోజులు కొనసాగనున్న జాతర





**చిన్నచింతకుంట, మేజర్ న్యూస్:** శ్రీకురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు గురువారంతో ముగిశాయి. ఈనెల 2 నుంచి ప్రారంభమైన స్వామి వారి బ్రహ్మోత్సవాలు 20 రోజులపాటు కొనసాగాయి. ఈనెల 18న స్వామి వారి ఆభరణాలు తొలగింపు చేయాల్సి ఉండగా భక్తులు, వ్యాపారస్తుల వినతి మేరకు మూడు రోజులపాటు పొడిగించి గురువారం రోజున స్వామివారి ఆభరణాలను ఆలయ అర్చకులు తొలగించి స్వామివారి ప్రధానాలయంలో అధికారులు, దేవస్థానం అధికారులు, అర్చకులు ఒక్కొక్క ఆభరణాలు లెక్కించి ఆభరణాల పెట్టెలో భద్రపరిచారు. ఆభరణాల పెట్టెను ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామివారి సన్నిధి నుంచి దేవస్థాన చైర్మన్ గౌని గోవర్ధన్ రెడ్డి స్వామివారి ఆభరణాలు పెట్టను తలపై ఉంచుకొని మంగళ వాయిద్యాలు, భక్తుల గోవింద నామస్మరణ నడుమ కొండ దిగువకు తీసుకొచ్చారు.అక్కడ ఆభరణాల పెట్టెను తీసుకెళ్ళేందుకు పోలీసులు ప్రత్యేక వాహనాన్ని ఏర్పాటు చేశారు. అక్కడి నుంచి ప్రత్యేక వాహనంలో ఆత్మకూరులోని ఎస్బిఐ బ్యాంకులో ప్రత్యేక లాఖరులో స్వామివారి ఆభరణాలను భద్రపరిచారు. 15 రోజులు కొనసాగనున్న జాతర శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు గురువారంతో ముగిసిన జాతర కొనసాగనుంది. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎల్లయ్య, ఆలయ ఈవో మదనేశ్వర్ రెడ్డి, మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి , ఎస్సై ఆర్ శేఖర్, ప్రధాన అర్చకులు వెంకటయ్య, పాలక మండలి సభ్యులు ఉంద్యాల శేఖర్ , కమలాకర్, నాగరాజు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల పట్టుదలను చూసి సవ్యాంగులు స్ఫూర్తిని పొందాలి

### - దివ్యాంగుల క్రీడా పోటీలను ప్రారంభించిన కలెక్టర్ ఆదర్శ సురబి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** దివ్యాన్గుల పట్టుదల కృషిని చూసి సవ్యాంగులు స్ఫూర్తి పొందాలని జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు.డిసెంబర్ 3న ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానాములో దివ్యాంగుల క్రీడా పోటీలను నిర్వహించగా జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ట్రై సైకిల్ పరుగు, చేస్, క్యారమ్, షార్ట్ ఫూట్ ఆటల పోటీలు నిర్వహించగా కలక్టర్ ట్రై సైకిల్ పోటీలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి ఏదో ఒక సమయంలో వైకల్యంతో బాధ పడతారని, లక్ష్య సాధనలో అది వైకల్యం మాత్రమే తప్ప అసాధ్యమైనది కాదని కలక్టర్ పేర్కొన్నారు. దివ్యాంగుల పట్టుదల, ఆత్మస్థైర్యాన్ని సవ్యాన్గులు సైతం స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. సంక్షేమ శాఖ ద్వారా పార ఒలింపిక్ మాదిరి జిల్లాలో దివ్యాన్గులకు క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని, గెలుపొందిన క్రీడాకారులకు, క్రీడల్లో పాల్గొన్న వారందరికీ డిసెంబర్ 3 న జరిగే ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమంలో బహుమతులు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మమ్మ, జిల్లా యువజన క్రీడల అధికారి సుధీర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, తహసిల్దార్ రమేష్ రెడ్డి, జిల్లా దివ్యాంగుల సంఘం సభ్యులు, దివ్యాంగులైన క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## మిరప పంటపై రైతులకు అవగాహన సదస్సు



**ఐజ మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండల పరిధిలో వెంకటేశ్వర ఫంక్షన్‌హాల్ నందు గురువారం రోజు మిరప పంటపై అవగాహన మరియు నూతన ఉత్పాదన అవగాహన సదస్సును యుపిఎల్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రస్తుతం శీతాకాల వాతావరణ దృష్ట్యా మిరప పంటపై వచ్చు కొమ్మయిందు, కాయకుళ్ళు, ఆకుమచ్చ, బూడిద తెగులు. ఎక్కువగా ఆశించడం జరుగుతుందని పంటను కాపాడుకోవాలి అంటే ఈ తేగులు నివారణకై యుపిఎల్ కంపెనీ వారి నూతన ఉత్పాదన ట్రీడియం అను సిలింద్ర నాశనని 800 గ్రాముల చొప్పున వాడితే మంచి ఫలితంతో పాటు పంట దిగుబడి మంచిగా వస్తుందని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో యుపిఎల్ ప్రతినిధులు ఏ కృష్ణారావు, శ్రీనివాసరెడ్డి, శ్రీనివాసులు ఐజ పరిసర రిటైలర్స్ మరియు ఐజ పట్టణ ప్రాంత ముఖ్య రైతులు పాల్గొని ఈ సదస్సును విజయవంతం చేశారు.

## ఖానాపూర్ ఊర చెరువులో చేప పిల్లల పంపిణీ



**బిజినపల్లి మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో భాగంగా గురువారం మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామం లో గల ఊర చెరువులో చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా గ్రామ ప్రత్యేక అధికారి నీతి ఆధ్వర్యంలో 100% రాయితీతో 90 వేల చేప పిల్లలను వదిలారు మస్యకారులు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత చేప పిల్లల పంపిణీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని పిలుపునిచ్చారు బొచ్చ 36000 రవ్వ 45000 మోసు 9000 చేప పిల్లలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి పవిత్ర మత్స సహకార సంఘం జిల్లా డైరెక్టర్ మస్కూరి బంగారయ్య నటల బాలస్వామి దారెడ్డి రఘుమారెడ్డి రామన్ గౌడు జగ్గని కోటయ్య శీను ఎడ్ల బాలరాజు తదితరులున్నారు.

## గ్రంథాలయ వారోత్సవాల్లో ప్రతిభ చాటిన శాశబ్ గుట్ట ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు



**పాలమూరు మేజర్ న్యూస్:** 57వ గ్రంథాలయ వారోత్స వాల్లో భాగంగా జిల్లా గ్రంథాలయ సంస్థలో నిర్వహించిన వివిధ పోటీల్లో శాషాబ్ గుట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. వ్యాసరచనలో 10వ తరగతి సాయి వెన్నెల, డ్రాయింగ్‌లో 7వ తరగతి అర్జున్,ముగ్గుల పోటీలో 9 వ తరగతి ఉజ్వల, భవ్య, పూజిత, విజయలక్ష్మి లు బహుమతులు, పార్టిసిపేట్ సర్టిఫికెట్ అందుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సేవియా నాయక్, ఉపాధ్యాయురాలు సునీత విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

## ఎస్‌జిఎఫ్ రబ్బీ బాలుర జిల్లా జట్టుకు ఎంపిక



**మహబూబ్ నగర్ స్పోర్ట్స్ మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆ ధ్వ ర్యం లో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని స్టేడియం మైదానంలో జిల్లా అండర్ 14 రబ్బీ బాలుర జట్టుకు ఎంపికలు నిర్వహించారు. ఈ ఎంపికలకు ముఖ్య అతిథులుగా డి వై ఎస్ ఓ శ్రీనివాస్, మహబూబ్ నగర్ జిల్లా స్కూల్ గేమ్స్ నిర్వాహ కార్యదర్శి డాక్టర్ శారదాబాయి జిల్లా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడా స్ఫూర్తితో విజేతలుగా నిలవాలని సూచించారు. ఈ సందర్భంగా మహబూబ్ నగర్ స్కూల్ గేమ్స్ నిర్వాహక కార్యదర్శి డాక్టర్ శారద భాయ్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా నుండి 150 మంది బాలురు ఎంపీలకు హాజరైనట్లు పేర్కొన్నారు జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోట్టీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు జగన్మోహన్ గౌడ్, నిరంజన్ రావు, మహమ్మద్ జియావుద్దీన్, బాలరాజు, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల సమయాన్ని పాటించని ప్రభుత్వ ఉపాధ్యాయులు

- గత మూడు రోజుల నుండి ఉపాధ్యాయులు లేకుండానే ప్రార్థనను నిర్వహించుకుంటున్న విద్యార్థులు
- 300 మంది విద్యార్థులు ఉండగా కేవలం ఇద్దరే ఉపాధ్యాయులు ఉన్నరు
- మరొక ఉపాధ్యాయుని గ్రామస్తులే చందా రూపంలో జీతం ఇస్తూ పెట్టుకున్నారు
- విచారణ జరిపి మెమో జారీచేసిన మండల విద్యాధికారి రాములు





**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ పరిధిలోని తుపత్రాల గ్రామం లో పాఠశాల సమయా వేళను ప్రభుత్వ ఉపా ధ్యాయులు సమయాన్ని పాటించడం లేదు విద్యార్థు లు ప్రభుత్వ పాఠశాలకు సమయానికి వచ్చిన ప్రేయ ర్ జరిపించడానికి ఒక్క ఉపాధ్యాయుడు కూడా సమయానికి రాకపోవడం తో విద్యార్థులు సొంతంగా ప్రేయర్ నిర్వహించుకుంటున్నారు, ఉపాధ్యాయుడు లేకుండా ప్రేయర్ చేస్తున్నటువంటి, పాఠశాల ముందుగా పొలాలకు వెళుతున్న తల్లిదండ్రులు ఉపాధ్యాయులు లేకుండా ప్రార్థనను నిర్వహించుకుంటున్న విద్యార్థులను చూసి అవకయ్యారు, ఉపాధ్యాయులు లేకపోయినా విద్యార్థులు క్రమశిక్షణతో ప్రేయర్ నిర్వహించుకోవడం చూసిన విద్యార్థులను ఒకవైపు మెచ్చుకుంటూనే మరోవైపు ఉపాధ్యాయులపై విరుచుకుపడ్డారు. కనీసం ఒక్క ఉపాధ్యాయుడైన సమయానికి వచ్చి విద్యార్థులకు ప్రేయర్ నిర్వహించుకుండా వృత్తి బాధ్యతాయుత రహితంగా ఎలా ఉంటారు అని ఉపాధ్యాయులను ప్రశ్నించారు, ప్రభుత్వ పాఠశాలలు మంచిగా ఉంటాయని మా పిల్లలను చదువు కొరకు పంపిస్తుంటే ఉపాధ్యాయులు ఇలా సమయానికి రాకుండా విద్యార్థుల జీవితాన్ని నాశనం చేసే విధంగా చేస్తే ఎట్లాఅనివారువాపోయారు, ఉపాధ్యాయులు తీరుపట్ల మండిపడ్డ తల్లితండ్రులు వెంటనే పాఠశాల ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని విద్యాధికారుల ను డిమాండ్ చేశారు. ఈ విషయమై ఉపాధ్యాయులను వివరణ అడగగా ప్రస్తుతం పాఠశాలలో 300 మంది విద్యార్థులు ఉన్నారు కానీ ఉపాధ్యాయులు కేవలం ఇద్దరే ఇద్దరు ఉన్నారు విద్యార్థులు నష్టపోకూడదన్న కారణంతో గ్రామస్తులు చందా రూపంలో జీతం ఇస్తూ ఒక ప్రైవేట్ ఉపాధ్యాయుడిని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా నియమించుకున్నారు. ఆయనతో కలిపి మొత్తం పాఠశాలలో ముగ్గురు ఉపాధ్యాయులు ఉండగా గత కొన్ని రోజుల క్రితం పాఠశాలల ఉపాధ్యాయుల బదిలీలలో వేరే పాఠశాలకు వెళ్లిన కారణంగా కొద్దిగా ఆలస్యమైందని దానికి చింతిస్తున్నామని ఇకనుండి ఇలా పునరావృతం కాకుండా చూసుకుంటామనీ మా విలేఖరితో అన్నారు. ఎంఈఓ ను వివరణ అడగగా ఆలస్యం అయిన మాట వాస్తవమే పూర్తి విచారణ జరిపి ఆ వెంటనే మెమో జారి చేశామని తెలిపారు. ఇదే విషయమై గ్రామస్తుల తో మాట్లాడగా అసలే పాఠశాలకు ఉపాధ్యాయుల కొరత ఉందని బాధపడుతూ ఉండగా కుండ ఉపాధ్యాయులు పాఠశాలకు సరిగా రాకుండా వేలకు రాకుండా పిల్లలకు పాఠాలు సరిగా చెప్పకపోతే వాళ్ళు వారి జీవితంలో ఎలా పైకి ఎదుగుతారు పిల్లలకు పాఠశాల జీవితమనేది చాలా ప్రాముఖ్యమని విద్యా ధికులు స్పందించి చర్యలు తీసుకొని తగు మార్గం చూపాలని అధికారులను వేడుకున్నారు.

## వరి కొనుగోలుతో రైతులకు మేలు : సింగిల్ విండో అధ్యక్షులు హనుమంత్ రెడ్డి



**లింగాల, మేజర్ న్యూస్:** రైతన్నలకు మేలు చేకూర్చే విధంగా మద్దతు ధరతో ఎంపిక చేసిన గ్రామాలలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలు రైతులకు లాభదాయకమని సింగిల్ విండో అధ్యక్షులు హనుమంత్ రెడ్డి అన్నారు. గురువారం సింగిల్ విండో ఆధ్వర్యంలో అంబటిపల్లి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రైతులు దళారుల చేత మోసపోకుండా రైతుల అవసరాలకు అనుగుణంగా మండలంలో అంబటిపల్లి సింగిల్ విండో ఆధ్వర్యంలో నాలుగు వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులకు మద్దతు ధరగా ఏ గ్రేడ్ రకానికి క్వింటాలుకు 2320, బి గ్రేడ్ రకానికి క్వింటాలుకు 2300 ప్రకటించిందన్నారు. రైతులు దళారుల మాటలు నమ్మి మోసపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధర ఇస్తున్న కొనుగోలు కేంద్రాలలో విక్రయించి అధిక లాభాలు పొందాలన్నారు. రైతులకు అన్ని విధాలుగా సింగిల్ విండో చేయుత అందిస్తూ వారి శ్రేయస్సు కోసం పనిచేస్తున్నదని అన్నారు. సింగిల్ విండో అందిస్తున్న సేవలను సద్వినియోగ పరుచుకొని రైతుల అభివృద్ధి లోకి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ అధ్యక్షులు,డైరెక్టర్ వెంకట్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అచ్యుతారెడ్డి, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు బంగారయ్య, సీఈఓ పాండు తదితరులు పాల్గొన్నారు.

# మాగనూరు పాఠశాలలో కలెక్టర్ వచ్చిన మారని తీరు

- మీ పిల్లలకు ఇదే భోజనాన్ని వండి పెడతారా - అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన మాజీ ఎమ్మెల్యే చిట్టెం



**మాగనూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో బుధవారం మధ్యాహ్న భోజనం వికటించి వందమంది విద్యార్థులకు అస్వాస్థతకు గురైన విషయాన్ని తెలుసుకొని గురువారం మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి మాగనూరు పాఠశాలను సందర్శించారు. సందర్శనంలో భాగంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మధ్యాహ్న భోజనంలో పురుగులు ఉండడంతో ఉదయం కలెక్టర్ వచ్చి సమీక్ష చేసిన కూడా తీరు మారలేదని అధికారులపై పాఠశాల ఉపాధ్యాయుల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్డీవో, ఫుడ్ ఇన్స్పెక్టర్‌వారి ఆధ్వర్యంలోఉండిన, స్టాక్ పాయింట్‌లో బియ్యంను పరిశీలించగా గడ్డలు,గడ్డలుగా ఉండి ఏమాత్రం వండడానికి పనికి రాకుండా ఉంది. అని ఇటువంటి ఆహారాన్ని మీ ఇంట్లో పిల్లలకు పెడతారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.విద్యార్థులు కూడా మధ్యాహ్నం భోజనం చేస్తున్న సమయంలో వండినాన్నంలో పురుగుల రావడంతో మేము ఈ అన్నాన్ని తినలేమని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి తో విద్యార్థులు వారి ఆవేదన వ్యక్తం చేశారు,అనంతరం మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి విద్యార్థులకు మంచి బియ్యాన్ని తెచ్చి వంట వారితో చేయించి మంచి భోజనాన్ని విద్యార్థులకు అందించారు.

## దేవరకద్రలో రోస్ట్ ఫ్యామిలీ రెస్టారెంట్ ను ప్రారంభోత్సవం చేసిన దేవరకద్ర ఎమ్మెల్యే



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల నాయకులు రాంపండు కుమారుడి రోస్ట్ ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి హాజరై రిబ్బన్ కటింగ్ చేసి రెస్టారెంట్ ను ప్రారంభించారు. రుచికరమైన వంటలు రోస్ట్ ఫ్యామిలీ రెస్టారెంట్ భవనంలో పప్పన్నంతో పాటుగా మటన్ బిర్యానీ చికెన్ బిర్యానీ రుచికరమైన బిర్యాని దేవరకద్రలో నూతనంగా ప్రారంభమైంది కాబట్టి ఈ రోస్ట్ ఫ్యామిలీ దాబాను. సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. మండల తాసిల్దార్ కృష్ణయ్య ఎంపీడీవో శ్రీనివాసరావు రాష్ట్ర మేదరి సంఘం ప్రధాన కార్యదర్శి కోన రాజశేఖర్ కొండాపూర్ జోహార్ దేవరకద్ర మండల పార్టీ అధ్యక్షులు అంజిల్ రెడ్డి కౌకుంట్ల మండల పార్టీ అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి రోస్ట్ ఫ్యామిలీ రెస్టారెంట్ రాంపండుతో పాటు కుటుంబ సభ్యులు కాంగ్రెస్ కార్యకర్తలు ఎండి జామిల్ రామస్వామి రామాంజనేయులు. కుమార్ కాంగ్రెస్ మండల నాయకులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది : ఎమ్మెల్యే తూడిమేఘా రెడ్డి

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలోని మత్స్యకారులందరినీ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు ప్రపంచ మత్స్యకార దినోత్సవ సందర్భంగా మత్స్యకార సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. మత్స్యకార కుటుంబాలను %దీజ ఙ% గ్రూప్ నుంచి %ూ% గ్రూప్ లోనికి మార్చడం చేపల వేట చేసుకునే మత్స్యకారులందరికీ చెరువులపై పూర్తి హక్కులు కల్పించడం, ఉచిత చేపపిల్లలను పంపిణీ చేయడం లాంటి అనేక కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని మత్స్యకారులు అందరికీ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మంచి రోజులు రానున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు మత్స్యసహకార సంఘాల సభ్యులకు, మహిళలకు, యువకులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు.

## అవాస్తవాలతో అధికారులను, ప్రజలను ఇబ్బందులకు గురి చేయొద్దు - మిడ్జిల్ తహసీల్దార్ పులి రాజు



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మిడ్జిల్ మండల కార్యాలయంలో తహసీల్దార్ పులి రాజు గురువారం కొన్ని పత్రికలలో వచ్చిన కథనాల గురించి మాట్లాడుతూ వాస్తవాలను పరిగణలోకి తీసుకొని నిజ నిజాలను తెలుసుకొని పత్రిక ప్రచురణలు చేయాల్సిందిగా కోరారు . మిడ్జిల్ మండలం బోయిన్పల్లి గ్రామ శివారులోని సర్వే నెంబరు 94ఆ/2 లో 1 ఎకర 19 గుంటల భూమి నీ అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారని తప్పుడు సమాచారంతో వార్తలు రాయించిన వ్యక్తులు డబ్బులకు ఆశపడి దొంగా రిజిస్ట్రేషన్ చేపిచ్చినట్టు కథనాలు సృష్టించి పత్రిక ముఖంగా ప్రకటనలు ఇవ్వడం. బోయిన్పల్లి శివారులోని సర్వేనెంబర్ 94ఆ/1లో 1 ఎకర 19 గుంటల భూమిని 94ఆ/2 లో భూమిని లీగల్ గా అన్ని ఒరిజినల్ డాక్యుమెంట్స్ పరిశీలించిన తర్వాత చట్టప్రకారంగా జిపిఎ ద్వారా, రెవెన్యూ కార్యాలయంలో అధికారులు అన్ని ఒరిజినల్ డాక్యుమెంట్స్ పరిశీలించిన యెడల చట్ట ప్రకారంగానే తొంట ఎల్లయ్య కు తన పేరిట రిజిస్ట్రేషన్ చెయడం జరిగింది. తప్పుడు కథనాలతో తప్పుడు ఆరోపణలతో పత్రిక మిత్రులను, రెవెన్యూ అధికారులను తప్పుదోవ పట్టించి తప్పుడు ప్రచురణలు తగదు అని పత్రిక ముఖంగా తెలియజేశారు.

### కేంద్ర ప్రభుత్వ రైతు కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘ టిద్దాం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. కురుమూర్తి



**పాలమూరు మేజర్ న్యూస్:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. కురుమూర్తి అన్నారు. గురువారం ఆల్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో నవంబర్ 26న చేపట్టనున్న మహాధర్నా కరపత్రాలను సిఐటియు జిల్లా కార్యాలయం ఎదురుగా ఐఎన్‌టియుసి, ఏఐటీయూసీ, టియుసిఐ, రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో విడుదల చేశారు. కార్యక్రమంలో ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు రాములు యాదవ్, ఆటో యూనియన్ నాయకులు బాబుమియా, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కోశాధికారి సుతారి తిరుమలయ్య, నాయకులు రాజ్ కుమార్ ,సత్యం పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి సిఐటియూ రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్



**పాలమూరు మేజర్ న్యూస్ :** భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని సిఐటియూ రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 26న జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ భవన నిర్మాణ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సిఐటియూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం సిఐటియు జిల్లా కార్యాలయంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథులుగాపాల్గొని మాట్లాడారు. ఎన్నో పోరాటాల ఫలితంగా ఏర్పాటు అయిన భవన నిర్మాణ సంక్షేమ బోర్డును కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేసే విధానాలు మానుకోవాలన్నారు. వెల్ఫేర్ బోర్డు నిధులను ప్రైవేటు భీమా సంస్థలకు ఇవ్వాలనే నిర్ణయాన్ని ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు.26వ తేదీ మహా ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. నిర్మాణ రంగంలో పనిచేస్తున్న సకల కార్మికులందరూ ధర్నాకురావాలని వారు కోరారు. సమావేశంలో భవనిర్మాణ కార్మిక సంఘం నాయకులు గోనెల రాములు, వర్ధ గాలన్న, సుతారి తిరుమలయ్య, పడాల వెంకటయ్య,ఎర్ర వెంకటయ్య,లక్ష్మయ్య, సత్తయ్య,కృష్ణయ్య, చంద్రయ్య, శ్రీను పాల్గొన్నారు.

## నేడు డోరోళ్ల లక్ష్మమ్మ అమ్మవారి బోనాలు



**కోస్గి మేజర్ న్యూస్:** కోస్గి పట్టణంలో వెలసిన డోరోళ్ల లక్ష్మమ్మ అమ్మవారి బోనాల ఉత్సవాలు శుక్రవారం నాడు నిర్వహించనున్నట్లు పట్టణ ముదిరాజ్ సంఘం నాయకులు తెలిపారు.పట్టణం నడి బొడ్డున వెలసిన అమ్మవారి బోనాలు ప్రతి ఏడాది కార్తీక మాసంలో ముదిరాజ్ కులస్తులు అత్యంత పవిత్రంగా అమ్మవారి బోనాలతో పాటు ముదిరాజ్ కులస్తులు వృత్తి చేపలు పట్టే వలలతో ఊరేగిస్తూ అమ్మవారి ఉత్సవాలు ఘనంగా జరుపుకుంటారు. పట్టణంలోని తెలుగు వీధి నుండి అమ్మవారి ఉత్సవ విగ్రహాలను,బోనాలను మరియు అలంకరించిన చేపల వలలను భక్తిశ్రద్ధలతో లక్ష్మమ్మ ఆలయానికి చేరుకుని బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకుంటారు.ఉత్సవాల సందర్భంగా ఆలయ కమిటీ మరియు ముదిరాజ్ సంఘం నాయకులు ఘనంగా ఏర్పాట్లు చేశారు.

## ఈనెల 24న గద్దర్ విగ్రహ నిర్మాణ భూమి పూజ...



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఈనెల 24న ప్రజా యుద్ధనౌక గద్దర్ విగ్రహ నిర్మాణ భూమి పూజ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు విగ్రహ నిర్మాణ కమిటీ కన్వీనర్ లక్ష్మణ శర్మ తెలిపారు. గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి పూజ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, తెలంగాణ సాంస్కృతిక సారధి ఛైర్మన్ డాక్టర్ గుమ్మడి వెన్నెల గద్దర్ హాజరవుతున్నట్లు తెలిపారు, పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరుకావాలని పిలుపునిచ్చారు, అదేవిధంగా పలువురు నాయకులు విగ్రహ స్థలాన్ని పరిశీలించారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, గద్దర్ విగ్రహ కమిటీ నాయకులు సదానందం, జంగన్న, భోజన్న, జక్క గోపాల్, సంజీయ్, రవి, గోపాల్, శేఖర్, బి క్షపతి, జగన్, వేంకటరమణ, నర్సింహా, రాము, సుకుమార్, రజిత, తదితరులు ఉన్నారు.

## జిల్లా జైలును సందర్శించిన న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి ఇందిరా



**పాలమూరు మేజర్ న్యూస్ :** జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి డీ.ఇందిర గురువారం జిల్లా జైలును సందర్శించారు. జైలులోని అన్ని వసతులను పరిశీలించి ఖైదీల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అంతకన్నా ముందే జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యాలయంలో ప్యానల్ అడ్వొకేట్స్,పార లీగల్ వాలంటీర్స్ లతో సమావేశమై న్యాయ సేవాధికార సంస్థ చేపడుతున్న కార్యక్రమాలపై సమీక్షించి, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన సూచనలు చేశారు. కార్యక్రమం లో పార లీగల్ వాలంటీర్స్, ప్యానల్ లాయర్స్ పాల్గొన్నారు.

## మిడ్జిల్ హై స్కూల్ లో జరిగిన మండల స్థాయి చెకిమికి సైన్స్ టాలెంట్ టెస్ట్ కి ఎంపికైన విద్యార్థులు



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మిడ్జిల్ మండల కేంద్రంలో జన విజ్ఞాన వేదిక, టి.యస్.యు.టి.యఫ్ మిడ్జిల్ మండల కమిటీ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల -మిడ్జిల్ గ్రౌండ్ లో మండల స్థాయి చెకిమికి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది.మండల స్థాయి నుండి నవంబర్ 28 న జిల్లా స్థాయికి తెలుగు మీడియం నుండి కేజీబీవీ మిడ్జిల్ విద్యార్థులు, ఇంగ్లీష్ మీడియం నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల -మిడ్జిల్ విద్యార్థులు, ప్రైవేట్ ఇంగ్లీష్ మీడియం సెయింట్ మేరీ హై స్కూల్ విద్యార్థులు సెలెక్ట్ కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ మండల విద్య అధికారి వి. సుధాకర్, జి.హెచ్.యం లు సరస్వతి, వెంకటయ్య, జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు ఆర్. రామ్ రెడ్డి, టి.యస్.యు.టి.యఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. నర్సిములు, మండల అధ్యక్షులు సి. వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి కె. రమేష్, మండలంలోని వివిధ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

### సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎస్సై నాగరాజు



**లింగాల,మేజర్ న్యూస్ :** సమాజంలో పెట్రేగిపోతున్న సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, డ్రగ్స్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎస్సై నాగరాజు అన్నారు. గురువారం లింగాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాల నివారణ,డ్రగ్స్ నిర్మూలన,శాంతి భద్రతల పరిరక్షణ తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పోలీసులు పాల్గొన్నారు.

## టీపీసీసీ అధ్యక్షుని కలిసిన మండల కాంగ్రెస్ నేతలు.



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నేతలు గురువారం హైదరాబాద్ గాంధీ భవన్ లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రథసారథి టి పి సి సి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. వారికి శ్రీరంగనాయక స్వామి ఫోటో అందజేసి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం రాజేంద్రప్రసాద్ యాదవ్, శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బి రాములు యాదవ్, మండల సింగిల్ విండ్ డైరెక్టర్ శ్రీను గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పలు సమస్య ల పై ఎమ్మెల్యే కు వినతి పత్రం అందిస్తున్న బి సి పొలిటికల్ అధ్యక్షులు మహేందర్ నాయకుడు



**మదనపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండల కేంద్రంలో అజ్జకొల్లు గ్రామంలో పలు సమస్యల గురించి అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించి సమస్య పరిష్కరించే విధంగా తొందరగా చూడాలని ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి కి వినతి పత్రం అందించడం జరిగింది ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వరలోనే హామీలను అమలు చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇవ్వడం జరిగింది.

### నూతన కూల్ డ్రింక్స్ షాప్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎస్ఐ



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో గురువారం అంబేద్కర్ కాలనీ కి చెందిన రాముడు భార్య గంగ తమ స్వశక్తితో నూతన కూల్ డ్రింక్ షాప్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీరంగాపూర్ ఎస్సై రామకృష్ణ రిబ్బన్ కట్ చేసి కొబ్బరికాయ కొట్టి నూతన కూల్ డ్రింక్ షాప్ ను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రెడ్డి చర్ల శ్రీహరి రాజు కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఎంపీపీ గాయత్రి పృధ్వి రాజు, రెడ్డి చర్ల శివరాజు,మాజీ ఎంపిటీసీ గూడెం ఎల్ల స్వామి, జి వెంకటేష్ , ఆర్ వెంకటస్వామి, దేవని శ్రీనివాసులు, బహుజన రమేష్ కాంగ్రెస్ నాయకులు, జె కురుమూర్తి , జలీల్ , రామరాజు, పి శ్రీనివాసులు, మద్దిలేటి, పర్వతాలు జె ఆశన్న, కె రవి ,ఎస్ చంద్రయ్య, నారాయణ,రమేష్ ,బి సంపత్ గ్రామ ప్రజలు కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## అలంపూర్ న్యాయవాదులు విధుల బహిష్కరణ




**అలంపూర్ మేజర్ న్యూస్ :** తమిళనాడు రాష్ట్రంలోని హూసురు పట్టణంలో న్యాయవాది పై దాడికి నీరసన గ అలంపూర్ న్యాయవాదులు రెండు రోజులు కోర్ట్ విధులకు హాజరు కారాదని గురువారం నిర్ణహించారు . ఈ సందర్భంగా గురువారం అలంపూర్ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు సురేష్ కుమార్ అధ్యక్షతన గురువారం ఉదయం అలంపూర్ కోర్టులో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసిన సమావేశంలో రెండు రోజులు కోర్టు కార్యకలాపాలకు దూరంగా ఉండాలని న్యాయవాదులందరు ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లు సురేష్ కుమార్ తెలిపారు, ఈ కార్యక్రమంలో అలంపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేష్ కుమార్, కార్యదర్శి ఆంజనేయులు, కోశాధికారి గవ్వల శ్రీనివాసులు, న్యాయవాదులు నారాయణ్ రెడ్డి, తిమ్మారెడ్డి, నాగరాజు యాదవ్, శ్రీధర్ రెడ్డి , గజేంద్రుడు, వెంకటరాముడు , శ్రీమతి రాజేశ్వరి, మధు, ఇతర ప్రాంతాల నుండి వచ్చిన న్యాయవాదులు వజ్ర భాస్కర్, తిరుమలేశ, మహానంది , కర్నూల్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు చాంద్ బాషా తదితరులు పాలొగొన్నారు.

## విజ్ఞానం వినోదంతోనే విద్యార్థుల్లో చైతన్యం ఎంఈఓ ఆర్. అశోక్ కుమార్




**అలంపూర్ మేజర్ న్యూస్ :** పాఠశాలల్లో విజ్ఞానం వినోదంతోనే విద్యార్థుల్లో చైతన్యం పెంపొందుతుందని మండల విద్యాధికారి ఆర్.అశోక్ కుమార్ తెలిపారు. ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలోత్సవం పిల్లల పండగ కార్యక్రమంలో భాగంగా గురువారం విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల హరిజనవాడలో ఉపన్యాస పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేష్ కుమార్, మహబూసాబ్, చంద్రశేఖర్, పార్వతమ్మ, బలగం నాగరాజు, లక్ష్మీకాంత, సోమన్న, ప్రజానాట్యమండలి నాయకులు అలీ అక్బర్, ఆశన్న, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్




**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ ధరూర్ పాఠశాలలో మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ కు వివిధ పాఠశాలల విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేశారు.ఈ పోటీల లో జిల్లా స్థాయికి ఎంపికైన పాఠశాలలు జడ్పీహెచ్ఎస్ ధరూర్, జడ్పిహెచ్ఎస్ మార్ల బీడు డిఏవి మోడల్ స్కూల్ రేవులపల్లి. టీజీడబ్ల్యూఆర్ఎస్ గురుకుల గూడెందొడ్డి. ఈ టాలెంట్ టెస్టులో మండలాల్లోని వివిధ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రాఘవేందర్, జె.వి.వి.కన్వీనర్ ఎల్లస్వామి,ఎం.ఏ. సంపత్ కుమార్, వీ.టి.అరవింద్ మైఖేల్,శ్రీధర్ ,రాధిక భాయ్, ఎస్.సంజీవ్, రాజు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల గోడ పత్రిక విడుదల



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపూర్ మండల కేంద్రంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా మండల ముదిరాజ్ సోదరులు గోడ పత్రిక ను రిలీజ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆంజనేయులు,జిల్లా ముదిరాజ్ సంఘం నాయకుడు వెంకటస్వామి, మండల ముదిరాజ్ సంఘము సభ్యులు చీర్ల శ్రీనివాసులు, చుక్క కృష్ణ, డి రవి, డి శాంతన్న,డబ్బా కృష్ణయ్య, బంగ్ల కృష్ణయ్య, శ్రీనివాసులు, బాలురాజు రంగన్న, చింతకాయల శ్రీనివాసులు,వాకిటి వెంకటన్న, తదితరులు పాల్గొన్నారు.

## మండల అధ్యక్షుని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండలం దంతనూరు గ్రామానికి చెందిన మదనాపురం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గజ్జల నాగన్న ను పరామర్శించిన మండల సీనియర్ నాయకులు గత కొన్ని రోజుల నుండి అనారోగ్యం తో బాధపడుతున్నడంతో కాంగ్రెస్ నాయకులు పరామర్శించడం జరిగింది వీరిలో వేమన్న, సత్యశిల రెడ్డి ,మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు ఆవుల రాఘవేంద్ర యాదవ్, వడ్డే రాజన్న , వార్డ్ మెంబర్ బాలస్వామి, తిరుమలాయపల్లి మార్కెట్ డైరెక్టర్ జానయ్య శ్రీను, పటేల్ సాయన్న , సింగల్ విండో డైరెక్టర్ నాగేంద్రం , కమ్మరి భాస్కర్, మణికొండ, వడ్డే భాను తదితరులు పాల్గొన్నారు.

## ఊర్కొండపేట దర్గాలో అన్నదానం



**ఊర్కొండ: మేజర్‌న్యూస్ :** మండలంలోని ఊర్కొండపేట గ్రామంలో హాజరత్ అమినోద్దీన్ వలియా దర్గా గంధం ఉత్సవాల్లో భాగంగా నిర్వాహకులు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదారం మాజీ సర్పంచ్ ధ్యాప నిఖిల్ రెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం వారికీ దర్గా కమిటీ సభ్యులు శాలువా పూలమాల తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సమి, దర్గా నిర్వాహకులు జహంగీర్, ఖదీర్, ఖాజమైనోద్దీన్, నాయకులు వహీద్, మనోహర్ రెడ్డి, కైసర్, మాసుం, ఆదినారాయణ తదితరులు ఉన్నారు.

## నకిలీ మద్యం సీజ్ చేసిన ఎక్సైజ్ పోలీస్ అధికారులు



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణ పరిధిలో బుధవారం రాత్రి నకిలీ మద్యం పట్టివేత కలకలం రేపింది, వివరాల్లోకి వెళితే రాయచూరు నుండి కర్నూలు వెళ్లే రోడ్డులో సాయంత్రం ఏడు గంటల ప్రాంతంలో ఐజ పట్టణ శివారులో ఇద్దరు వ్యక్తులు మహీంద్రా స్కార్పియో వాహనంలో ఆరు లీటర్ల నకిలీ మద్యం తరలిస్తుండగా గద్వాల్ జిల్లా మద్యపానం నిషేధ మరియు ఎక్సైజ్ అధికారి విజయభాస్కర్ ఆదేశాల మేరకు గద్వాల్ పోలీస్ స్టేషన్ ఎక్సైజ్ అధికారులు పట్టుకోవడం జరిగింది. స్కార్పియో వాహనం సీ చేసి మొత్తం నలుగురు నిందితుల మీద కేసు నమోదు చేయడం జరిగిందని అందులో ఒక నిమిషం అరెస్టు చేయగా మిగతా ముగ్గురు పదారిలో ఉన్నారని పోలీసు అధికారులు తెలిపారు. నిందితులు ఈడిగ చిన్న ఊరుకుంద గౌడ్ తండ్రి నరసింహులు లో ఉన్న నిందితులు బోయ రవి నాయుడు, ఈడిగ పెద్ద ఊరుకుంద, బోయ భీమేష్ నాయుడు గా ఉన్నట్టు తెలిపారు.

## జడ్పిహెచ్ఎస్ పాఠశాలలోచెకుముకి టాలెంట్ టెస్ట్



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాల్పేట మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో చెకుముకి టాలెంట్ టెస్ట్ గురువారం నాడు నిర్వహించారు మండలంలోని పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు తెలుగు మీడియం ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో హెచ్ఎం రమాదేవి రామచంద్రయ్య శోభారాణి సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో 42 శాతం బీసీలకు కు కల్పించాలి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీలకులకు 42 శాతం కల్పించాలని ముదిరాజుల అభివృద్ధి కోసం వెయ్యి కోట్ల నిధులు కేటాయించాలని మత్స్యకారుల సంఘం మండల అధ్యక్షుడు కే బాలరాజు కోరారు గురువారం ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంలో మత్స్యకారుల సహకార సంఘం ఆధ్వర్యంలో జెండా ఎగరవేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ మత్స్యకారులకు 3000 కోట్లు నిధులు కేటాయించాలని వివిధ పథకాల ద్వారా మత్స్యకారుల కుటుంబాలను ఆదుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు మేస్త్రి బాలయ్య ఉపాధ్యక్షులు ఎస్ రాములు సెక్రటరీ కోరమును చంద్రయ్య డైరెక్టర్లు గంగారం వెంకటయ్య పోతురాజు రాములు, మైబూసు కే వెంకటయ్య బి సాయిబాబు నరసింహ నాగరాజు వాసు ఆంజనేయులు రాములు కే వెంకటయ్య బాలస్వామి బాలరాజు శేఖర్ తదితరులున్నారు.

## పోచమ్మ తల్లి దేవాలయానికి భూమి పూజ....



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ పోచమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి గురువారం కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవ మార్గం సన్మార్గమని ప్రతి ఒక్కరూ భక్తి భావంతో మెలగాలన్నారు, ఈ కార్యక్రమంలో కల్వకుర్తి టౌన్ ప్రెసిడెంట్ చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు, నాయకులు హనుమ నాయక్, నాని యాదవ్, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, నవీన్, పోచమ్మ తల్లి దేవాలయ నిర్మల కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

## ముగ్గురు వ్యక్తులకు రిమాండ్ కు తరలింపు




**లింగాల,మేజర్ న్యూస్:** దొంగతనానికి పాల్పడిన ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ తరలించినట్లు ఎస్సై నాగరాజు తెలిపారు. గురువారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని వల్లభాపూర్ గ్రామానికి చెందిన గాలి వెంకటయ్య అనే రైతు పొలంలో ఈ నెల 16 న ఏడు స్ప్రింకులర్లను ముగ్గురు వ్యక్తులు దొంగిలించారు. స్పిన్లర్లను దొంగిలించిన తెలకపల్లి మండలం గోలగుండం గ్రామానికి చెందిన కడెం ఎల్ల స్వామి, లింగాల మండల కు చెందిన మాడాపూర్ మధ్యలో వెంకటయ్య, చింతామల్లేష్ లపై బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచగా రిమాండ్ కు తరలించినట్లు వెల్లడించారు.

## ధాన్యాన్ని నాణ్యతగా కొనుగోలు కేంద్రాలకు తేవాలి....
## పిఏసిఎస్ చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి...



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** చెత్తాచెదారం, తాలు, తేమ శాతం లేకుండా నాణ్యతగా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తేవాలని పిఏసిఎస్ చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి రైతులకు సూచించారు. గురువారం కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు చేస్తున్న వరి ధాన్యాన్ని అధికారులతో పరిశీలించారు, ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ శ్యామ్, మార్కెట్ సెక్రటరీ భగవంతు, ఏవో సురేష్, డైరక్టర్ వెంకటయ్య, రైతులు లక్ష్మారెడ్డి, దామోదర్ రెడ్డి, శివయ్య, శంకర్, శేఖర్ రెడ్డి, సీఈవో వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## పుస్తక పఠనంతో తలెత్తుకు తిరుగొచ్చు : దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి



**పాలమూరు మేజర్ న్యూస్:** పుస్తక పఠనం వల్ల వచ్చే జ్ఞానంతో సమాజంలో తల ఎత్తుకు తిరిగే అవకాశం ఉంటుందని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గురువారం జిల్లా గ్రంథాలయ సంస్థలో జరిగిన ముగింపుకార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలకు, పాల్గొన్న వారికి బహుమతులను అందజేశారు. గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలు అని,ప్రతి ఒక్కరూ గ్రంథాలయానికి వెళ్లి పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని సూచించారు. గ్రంథాలయ వారోత్సవాలను విద్యార్థిని, విద్యార్థులు, పాఠకులను అభినందించారు.కార్యక్రమంలో ముడా చైర్మన్, మార్కెట్ కమిటీ చైర్మన్లు లక్ష్మణ్ యాదవ్,బెక్కరి అనిత, గ్రంథాలయ కార్యదర్శి మనోజ్ కుమార్, హర్షవర్ధన్ రెడ్డి , సిరాజ్ ఖాద్రి, నవీన్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, ఫయాజ్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు శాస్త్రీయ వైఖరిని పెంపొందించుకోవాలి - ఏఎంఓ డి. శ్రీనివాస్



**పాలమూరు మేజర్ న్యూస్ :** విద్యార్థులు చిన్నతనం నుంచి శాస్త్రీయ వైఖరిని పెంచుకొని ప్రగతి పథంలో పయనించాలని మహబూబ్ నగర్ జిల్లా అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ దుంకుడు శ్రీనివాస్ అభిప్రాయపడ్డారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఆర్.వి .ఎం హాల్లో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం జరిగిన చెకుముకి మండల స్థాయి సంబరాలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.దక్ష,మౌంట్ బేసిల్,మోడ్రన్, శాసాబ్ గుట్ట, కోడూరు,భగీరథ కాలనీ మైనారిటీ గురుకుల పాఠశాలల విద్యార్థులు విజేతలగా నిలిచి జిల్లాస్థాయి పరీక్షల్లో స్థానం సంపాదించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలను అందించారు. జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ప్రహ్లాద రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంఈఓ లక్ష్మణ్ సింగ్, జేవివి జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి ఉపాధ్యక్షులు అశోక్ గౌడ్, ఆర్. ప్రమోద్ కుమార్, రమాదేవి, పరిమళ, అరుణ, వివిధ పాఠశాలలకు చెందిన గైడ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### పంట సాగుకు నీరు విడుదల చేయాలని అధికారులకు వినతులు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** పట్టణ పల్లాబుర్జు శివారుకు సంబంధించిన ఆయకట్టు చెరువు కింద సాగు చేస్తున్న రైతులు కొండారెడ్డిపల్లి చెరువు నిండుకుండల నిండి చెరువు నీరు పారుతున్న సందర్భంగా ప్రస్తుతం వేసవి పంట పండించేందుకు నీరు విడుదల చేయాలని రెండో పంటకు నీరు కావాలి కావున వరి పండించె సాగునీరు విడుదల చేయాలని గురువారం రోజు మండల తాసిల్దారు కార్యాలయము నందు డిప్ట్ తాసిల్దార్ కి వినతి పత్రం సమర్పించడం జరిగినది. సాగు చేసుకునే రైతుకు సాగునీరు అందించాలని నీటిపారుదల శాఖ ఇరిగేషన్ ఈవో కార్యాలయం నందు కూడా భారతీయ కిసాన్ సంఘ్ నగర కమిటీ ఆధ్వర్యంలో ఆకుల వెంకటప్ప అధ్యక్షతన నగర కార్యదర్శి ఆంజనేయులు నగర ఉపాధ్యక్షులు గొడుగు లక్ష్మీనారాయణ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రభువు మిస్కిన్ ఆకుల రాజ్కుమార్ గాళ్ళ కిష్టప్ప రాష్ట్ర జోనల్ కార్యదర్శి వె%శీ%కోబా తదితరులు పాల్గొనడం జరిగినది.

## రైతులకు అందుబాటులో యాసంగి విత్తనాలు..

**కోస్గి మేజర్ న్యూస్:** కోస్గి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము కార్యాలయంలో యాసంగి సీజన్ కు కావలసిన వరి విత్తనాలు అందుబాటులో ఉన్నయని కోస్గి సింగిల్ విండో చైర్మన్,డిసీసీబీ డైరెక్టర్ తూము భీంరెడ్డి తెలిపారు.గురువారం సింగిల్ విండో కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ తో కలిసి వరి విత్తనాల బస్తాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.వరి 1010- 25 కేజీల బస్తా ధర 995 రూపాయలు,కె ఎన్ ఎం 1638 రకం 25 కేజీల బస్తా ధర 1005 రూపాయలుగా అందుబాటులో ఉన్నాయని అన్నారు. కావున కావాల్సిన రైతులు భూమి పాస్ బుక్కు, ఆధార్ కార్డు జీరాక్స్ కాపీలు, తీసుకొని సహకార సంఘం కార్యాలయం నందు సంప్రదించలని కోరారు.ఇట్టి అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈసందర్బంగా రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు



**దామరగిద్ద మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని గత్ప గ్రామంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కన్వీనర్ గ్యాంగ్ హనుమంతు కో కన్వీనర్ మద్దెల బీడ్ హనుమంతు ,పాండు గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో గత్ప గ్రామంలో కరపత్రం విడుదల చేయడం జరిగింది.డిసెంబర్ ఒకటో తారీకు హైదరాబాదులో జరిగే మాలల సింహ గర్జన బహిరంగ సభకు అధిక సంఖ్యలో మాల సోదరులు పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయాలని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో మాలలు చాలా తక్కువగా ఉన్నారని మందకృష్ణ దొంగ ప్రచారం చేసి మనకు అన్యాయం చేస్తా ఉన్నారని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో 50 లక్షల మాలలు ఉన్నారని సర్వేలో తేలడం జరిగింది.మనము మన సత్తా బహిరంగ సభలో చూపాలని,అదేవిధంగా గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది గ్రామ కన్వీనర్ గా భరత్ కో కన్వీనర్లు మాల రాములు ,హనుమంతు, ఎం రాములు,మోహన్ ,మాల ఆశప్ప ,మాణిక్యప్ప ,అనిల్ కుమార్ ,శ్రీకాంత్ సూతరి హనుమంతు ,బొంబాయి వెంకటప్ప,బుగ్గప్పని ఎన్నుకోవడం జరిగింది.

## పేద బిడ్డల జీవితాలతో చెలగాటమాడుతున్న రేవంత్ రెడ్డి సర్కార్.

### - బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్



**మక్తల్ మేజర్ న్యూస్ :** పేద బిడ్డల జీవితాలతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చెలగాటమాడుతున్న దని బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. గురువారం పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాగనూరు ప్రభుత్వ పాఠశాలలో వంద మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలన్నారు. మీ పిల్లలు చదివే బడుల్లో ఇట్లాంటి భోజనమే పెడుతున్నారా ? అని ప్రశ్నించారు. ప్రజా వ్యతిరేకతతో గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు తన్ని తరిమేస్తే నేడు రేవంత్ రెడ్డి సర్కారు కూడా కేసీఆర్ పాలనను మించిపోయిందని విమర్శించారు. ప్రజా పాలన పేరుతో ప్రజల్ని నయవంచనకు గురి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలించే అర్హత లేదన్నారు. విద్యార్థులకు కనీసం భోజనం పెట్టలేని స్థితిలో ఉన్నదంటే ప్రజా పాలన ఎంత అధ్వానంగా ఉన్నదో ప్రజలు గమనించాలన్నారు. విద్యార్థుల అస్వస్థతకు కారణమైన బాధ్యులపై, అధికారులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా కార్యదర్శి బండారి చంద్రశేఖర్, మక్తల్ అసెంబ్లీ అధ్యక్షులు గువ్వల తిరుపతి, అసెంబ్లీ ఇంచార్జ్ పాలెం వెంకటయ్య, బీఎస్పీ సోషల్ మీడియా ఇంచార్జి అశోక్, బీఎస్పీ నాయకులు అజయ్ కుమార్, వెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల అస్వస్థతకు ప్రభుత్వానిదే బాధ్యత

### - బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** మాగనూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో నాణ్యత లోపించి దాదాపు 110 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గుర కావడానికి పూర్తి బాధ్యత ప్రభుత్వానిదే నని ఇది బాధ్యతా రాహిత్యమని బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రోజు రోజుకు రాష్ట్రంలో ఇలాంటి ఘటనలు జరుగుతున్నప్పటికీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని అన్నారు. ఈ ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి విద్యార్థుల ప్రాణాలకు రక్షణ కల్పించడంతోపాటు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రి లేకపోవడం చూస్తుంటే విద్యా శాఖ పట్ల ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందన్నారు. తక్షణమే చర్యలు చేపట్టకపోతే బిజెపి ఆధ్వర్యంలో రాజీలేని పోరాటం చేస్తామని ఆమె హెచ్చరించారు.

# అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా జనరంజక పాలన

### - అదనపు కలెక్టర్(రెవెన్యూ) లక్ష్మీనారాయణ - ధూం..ధాంగా సాగిన కళా ప్రదర్శనలు

### - ప్రతిబింబించిన తెలంగాణ సంస్కృతి - ప్రభుత్వ సంక్షేమ పాలనను ఆవిష్కరించిన కళాకారులు



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి పాటుపడుతూ జనరంజక పాలనను అందిస్తోందని అదనపు కలెక్టర్(రెవెన్యూ) లక్ష్మీనారాయణ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తి చేసుకుంటున్న సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ప్యారడైజ్ ఫంక్షన్ హాల్ లో బుధవారం సాయంత్రం నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవ సంబురాలు ఘనంగా జరిగాయి. అట్టహాసపు ఏర్పాట్లతో ఆహ్లాదకర వాతావరణంలో సాగిన కళాయాత్ర ప్రదర్శనలో బృందం ఆటపాటలతో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను చాటుతూ, ప్రభుత్వ సంక్షేమ పాలనను ఆవిష్కరింపజేశారు. ముఖ్య అతిథులుగా అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ నరసింహారావు, సంగీత నాటక అకాడమీ ఛైర్మన్ అలేఖ్య పుంజాల అన్ని శాఖల జిల్లా అధికారులు, పెద్ద సంఖ్యలో మహిళలు, యువతీయువకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని ఎంతో ఆసక్తి తో కళాకారుల ప్రదర్శనలను తిలకించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చారని అన్నారు. ఇచ్చిన ప్రతి హామీకి కట్టుబడి ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పడిన 48 గంటలలోనే ఆరు గ్యారంటీలలో రెండు గ్యారంటీలను అమలు చేసిందని అన్నారు. మహాలక్ష్మి పథకం కింద రాష్ట్రంలో మహిళలు, ట్రాన్స్ జండర్లకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిందని, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా అందించే వైద్య సేవల పరిమితిని 5 లక్షల నుంచి 10 లక్షల రూపాయలకు ప్రభుత్వం పెంచిందన్నారు. ఈ పథకం కింద అందించే చికిత్సల సంఖ్యను కూడా 1835 కి పెంచిందని ఆయన వివరించారు. ప్రగతి భవన్ ను మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్ గా మార్చి, ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు “ప్రజావాణి”కి శ్రీకారం చుట్టి, వారంలో రెండు రోజులు ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తోందని తెలిపారు. 500 రూపాయలకే వంటగ్యాస్ సిలెండర్ సరఫరా, గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల కంటే తక్కువ విద్యుత్ వినియోగిస్తున్న గృహాలకు ఉచిత విద్యుత్ అందిస్తోందని తెలిపారు. దేశ చరిత్రలోనే ఎక్కడా లేనివిధంగా తెలంగాణాలో రైతులకు రూ. 31 వేల కోట్ల రూపాయల పంట రుణాలను మాఫీ చేసి అన్నదాతల పట్ల తన చిత్తశుద్ధిని చాటుకుందని అన్నారు. రైతులకు కనీస మద్దతు ధరతో పాటు సన్న బియ్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ అందిస్తోందని తెలిపారు. ఏడాది కాలంలోనే 50 వేల ఉద్యోగాలను భర్తీ చేస్తూ, నిరుద్యోగ యువతలో భరోసా కల్పించేందుకు జాబ్ క్యాలెండర్ ను ప్రకటించిందని గుర్తు చేశారు. హాస్టల్ విద్యార్థులకు కాస్మెటిక్స్, మెస్ చార్జీలను గణనీయంగా పెంచిందని, పాఠశాలల బలోపేతానికి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పెద్ద ఎత్తున నిధులు వెచ్చిస్తూ మౌలిక సదుపాయాలు పెంపొందిస్తోందని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ పరంగా ప్రయోజనం చేకూర్చాలనే లక్ష్యంతో సామాజిక, ఆర్థిక పరిస్థితుల విశ్లేషణ కోసం ఇంటింటి సమగ్ర సర్వే జరిపిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (ఎల్బీ) నర్సింగ రావు, జెడ్పి సీఈవో కాంతమ్మ, అలంపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమ, వడ్డేపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ కరుణ సూరి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, పిఏసిఎస్ డైరెక్టర్ సుభాన్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, కౌన్సిలర్లు,అన్ని శాఖల జిల్లా అధికారులు, పెద్ద సంఖ్యలో మహిళలు, యువతీయువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాగనూర్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులపై సస్పెన్షన్ ఎత్తివేయాలి

### - మధ్యాహ్న భోజనం కోసం నాణ్యమైన పురుగులు లేని బియ్యాన్ని పాఠశాలలకు ప్రభుత్వం సరఫరా చేయాలి

### - డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షురాలు హైమావతి



**మక్తల్ మేజర్ న్యూస్ :** మాగనూరు పాఠశాలలో ఉపాధ్యాయుల పై సస్పెషను వెంటనే ఎత్తివేయాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ డిటిఎఫ్ జిల్లా అధ్యక్షురాలు హైమావతి అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం వికటించి, మాగనూరు పాఠశాలలో 15 మంది విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయిన విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యవేక్షించి చర్యలు తీసుకోమని కలెక్టర్ ను ఆదేశించడం, అందుకు బాధ్యులను చేస్తూ ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యం.ఈ.ఓ అయినా మురళీధర్ రెడ్డిని, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడైన బాబురెడ్డిని సస్పెన్షన్ చేయడం, వంటి పరిణామాలు వెంట వెంటనే జరిగిపోయాయి. అని ఈ పరిణామాల్ని గమనిస్తే ప్రభుత్వాలకు, అధికారులకు పిల్లల మీద ప్రేమ ఉన్నట్టు కనిపిస్తుంది.కానీ వాస్తవానికి సన్న బియ్యం పేరుతోటి రాష్ట్ర ప్రభుత్వం ,విద్యార్థులకు సరఫరా చేస్తున్న బియ్యంలో ఏ మాత్రం నాణ్యత ఉండదు అని మధ్యాహ్న భోజనం కోసం వాటిని సిద్ధం చేస్తున్నప్పుడే ,పురుగులు బయటికి వస్తుంటాయి అని ఇందులో ముఖ్యంగా వంట ఏజెన్సీలకు రావలసిన బిల్లులు కూడా రెగ్యులర్ గా ఇవ్వకుండా, నెలల పాటు పెండింగ్లో పెట్టడం మూలంగా, దాని ప్రభావం మధ్యాహ్న భోజనం యొక్క నాణ్యత మీద తప్పకుండా వుంటుంది. నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయాలి.కూరగాయలు, పప్పు,ఉప్పు, నూనెలు వంటి వంట సరుకు యొక్క నాణ్యతను నిరంతరం తనిఖీ చేస్తూ ఉండాలి. ఈ బాధ్యతను పూర్తిగా ప్రభుత్వమే చేపట్టాలని.ఇది ఒక వ్యవస్థ వైఫల్యంగా భావించి, ఉపాధ్యాయుల పై వెంటనే సస్పెన్షన్ ఎత్తివేయాలని, భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా, కఠినమైన, ప్రణాళిక బద్ధమైన పర్యవేక్షణ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని, విద్యాశాఖ అధికారులను హైమావతి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పరందాములు, పరంజ్యోతి,శ్రీవిద్య,సలీం,రేణుక,విజయలక్ష్మి,ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

## గుడ్ లైఫ్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం





**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా ఐజ పట్టణ పరిధిలోనీ సంత బజారులో ఉన్న అంబేద్కర్ విజ్ఞాన కేంద్రంలో గురువారం రోజు గుడ్ లైఫ్ మినిస్ట్రీస్ అనే స్వచ్ఛంద సంస్థ వారు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఇట్టి వైద్యుల శిబిరంలో ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు, కంటి అద్దాలు, బిపి పరీక్షలు, షుగర్ పరీక్షలు మరియు తగిన ఔషధాలు, మందులు ప్రజలకు అందజేశారు. కార్యక్రమంలో ఎస్సీ కాలనీ ప్రజలు, కోట్ల వీధి కాలనీ ప్రజలు, సంత బజార్ కాలనీ ప్రజలు, ఉప్పల్ దొడ్డిపేట ప్రజలు భారీగా వచ్చి ఆరోగ్య సేవలు వినియోగించుకున్నారు. స్వచ్ఛంద వ్యవస్థాపకులు అయిన శ్యామ్ గుంటి వారు ప్రజలకు ఎన్నో సమస్యల నుంచి సేవ చేస్తున్నారని నిర్వాహకులలో ఒకరైన మహేష్ అన్నారు. ఈ వైద్య శిబిరమే కాక దశాబ్ద కాలం పాటు ఉచితంగా పిల్లల యువత ప్రస్తుత కాలంతో పోటీపడే విధంగా నాణ్యమైన టెక్నాలజీలో భాగమైన కంప్యూటర్ విద్యను 45 రోజుల కోర్సును సుమారు ఒక విద్యార్థికి పది నుంచి 12,000లో ఖర్చు అయ్యే కోర్సులు ఉచితంగా అందజేస్తున్నారు. చాలామంది ఇందులో మంచి ప్రావీణ్యం పొంది వివిధ కంపెనీలలో ఉద్యోగాలను సైతం చేసుకుంటున్నారు. మరి కొంతమంది యువత ప్రభుత్వ ఉద్యోగాలలో ఉద్యోగాలు సంపాదించుకోవడానికి సర్టిఫికెట్లను ఉపయోగించుకున్నారు. ఐజ లోనే కాక వివిధ గ్రామాలలో ఉచిత ఆరోగ్య శిబిరాలు నిర్వహించి ప్రజలకు మేలైన సేవలు అందిస్తున్నారు. స్థానికంగా ఉండే యువత వీరి సేవలను గుర్తించి స్వచ్ఛందంగా కొంతమంది ముందుకు వచ్చి వీరికి సహాయ సహకారాలు అందిస్తున్నారు అందుకు నిర్వాహకులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్యాంపు విషయమై కాలనీలో ఉన్న ప్రజలు చాలా సంతృప్తికరంగా ఉందని ఎంతో విలువైన మందులు మాకు ఉచితంగా అందజేశారని స్వచ్ఛంద సంస్థకు గుడ్ లైఫ్ మినిస్ట్రీస్ వరకు శ్యాం సార్ కి ప్రత్యేక మా కృతజ్ఞతలు అని వారి అభిమానాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు శ్యాం గుంటి, జడ్సన్ పాల్, లియండర్ లతోపాటు ఐజ యువకులు మహేష్ భాస్కర్ శరత్ తదితరులు ఉన్నారు.

## బాధితులందరికీ న్యాయం చేయాలి

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని దేవరకొండ రోడ్డు లో సర్వేనెంబర్ 267, 268, 300, 301 గల వెంచర్ ఆదర్శనగర్ పేరుతో 2010 లో ఏర్పాటు చేసి ప్లాట్లు విక్రయించడం జరిగిందని గుండోజు గంగాధర్ తెలిపారు. వెంచర్ లో అక్రమంగా పట్టణానికి చెందిన ఎద్మ సుదర్శన్ రెడ్డి కడీలు పాతి వైర్ తో ఫెన్సింగ్ చేయడం జరిగిందని అతనిపై చర్యలు తీసుకుని బాధితులందరికీ న్యాయం చేయాలని కోరుతూ గురువారం తహసిల్దార్ ఇబ్రహీం కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంచర్ లో ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా దౌర్జన్యంగా ఫెన్సింగ్ చేసి భూమిని ఆక్రమించుకోవడం ఎంతవరకు సమంజసమని తమ గోడును విన్నామించారు, భూఆక్రమణ పై అధికారులు విచారణ చేసి బాధితులకు న్యాయం చేయాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని గంగాధర్ హెచ్చరించారు, ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్, పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు, తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన వారిలో హరీష్, కాశిరెడ్డి ఉన్నారు.

## ఉప్పల ట్రస్ట్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామానికి చెందిన గోరటి శ్రీనివాసులు అనారోగ్యంతో మృతిచెందారు. గురువారం విషయం తెలుసుకున్న మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత, మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ తక్షణసాయంగా మూడు వేల రూపాయల నగదును తన అనుచరుల ద్వారా బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు, అదేవిధంగా గ్రామ పార్టీ నాయకులు ఆరువేల రూపాయలు అందజేశారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దేశం సునీత వెంకట్ రెడ్డి, రైతూ సమన్వయ సమీతి అధ్యక్షులు తలసాని కృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ సంతోష మల్లేశ్, మాజీ ఉపసర్పంచ్ మదమ్మోహ రావు, రంగయ్య. విజయ డెయిరీ అధ్యక్షులు కంకల శ్రీశైలం, మాజీ వార్డు సభ్యులు డొక్కా లింగం, సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి, రాంరెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు %ు% ఉప్పల వెంకటేశ్ మిత్ర బృందం సభ్యులు వట్టెపు కిషోర్, తలారి పురుషోత్తం,బీజినేపల్లి బాలరాజు, వట్టేపు గణేష్, ఆంజనేయులు, పెరుమ్మల్ల రమేష్ ,కృష్ణ తదితరులు ఉన్నారు.

## ఆలయ అభివృద్ధికి కృషి



**వెల్దండ మేజర్ న్యూస్ :** ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని సింగిల్ విండో డైరెక్టర్ కాంగ్రెస్ నాయకులు వెంకటయ్య గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్ర సమీపంలోని ప్రాచీన దేవాలయంగా పేరొందిన పురాతన ఆలయం.శివుని గుట్టపై కి వెళ్లడానికి భక్తులకు దారి లేక తీవ్ర ఇబ్బందులు గురవుతుండడంతో. స్థానికులు ఆయన దృష్టికి తీసుకెళ్లడంతో. తన సొంత ఖర్చుతో జెసిపితో. కంప చెట్లను. గుంతలను పూడ్చి వేయించి కొత్త రహదారి ఏర్పాటు చేసేందుకు శ్రీకారం చుట్టారు ఈ కార్యక్రమంలో. మాజీ సర్పంచ్ యన్నం భూపతిరెడ్డి. నాయకులు. కిష్టాల్. వెంకటేష్. పురుషోత్తమాచారి. రామస్వామి. శ్రీను. శేఖర్. ఈశ్వర్ గౌడ్. భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరు: సీపీఎం



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** నేడు సిపిఎం ఆధ్వర్యంలో వామపక్ష పార్టీల రాష్ట్ర నేతలు లగాచర్ల భాధిత రైతులను, గిరిజనులను కలిసి వారు చేస్తున్నా పోరాటానికి సంఘీభావం తెలిపేందుకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్ర%శీ% నేతృత్వంలో వామపక్ష పార్టీల రాష్ట్ర నేతలు వస్తున్న సందర్భంగా నారాయణ పేట జిల్లా దామరగిద్ద మండలం సిపిఎం నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం తగదని సిపిఎం మండల కార్యదర్శి అంజిలయ్య గౌడ్ నాయకులు జోషి అన్నారు.ప్రభుత్వం పోలీస్ నిర్భంధం తో ప్రజా ఉద్యమాలను అణచి పరిపాలన కొనసాగించడం అనాలోచిత నిర్ణయమన్నారు. అభివృద్ధి పేరుతో రైతుల భూములను లక్కోవాలని చుస్తే ఎర్రజెండా సీపీఎం పార్టీ పేదప్రజల, రైతుల పక్షాన నిలబడి పోరాడుతుందని హెచ్చరించారు.

## ఘనంగా ప్రపంచ మత్స్య దినోత్సవం

**ధన్వాడ మేజర్‌న్యూస్:** ధన్వాడ మండల కేంద్రంలోని ముదిరాజ్ భవన్ దగ్గర మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మరియు ధన్వాడ మత్స పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు నీరటి నరసింహనాయుడు ఆధ్వర్యంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా అందరి సమక్షాన కేకు కట్ చేసి, స్వీట్స్ పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధన్వాడ మత్స్య పారిశ్రామిక సంఘం కార్యదర్శి గుండ్లకుంట నరసింహులు ముదిరాజ్, డైరెక్టర్లు వల్కే ఆనంద్, నీరటి నారాయణ ముదిరాజ్, నీరటి వెంకటప్ప ముదిరాజ్, ఎలిగేండ్ల పెంటన్న ముదిరాజ్, పి.వెంకటేష్, రామచంద్రయ్య ముదిరాజ్,చింతకాయల బాలయ్య ముదిరాజ్, గువ్వల పల్లి కురుమయ్య ముదిరాజ్, ఎలిగెండ్ల వెంకటేష్ ముదిరాజ్, పులిమామిడి రాములు, నిరటి శివ ముదిరాజ్ పాల్గొన్నారు.

**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి మండల కేంద్రంలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ మత్స్య దినోత్సవాన్ని వచ్చే పారిశ్రామిక సహకార సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా మండల కేంద్రంలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘ భవనంలో మత్స్యకారులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షులు జంగం సత్యనారాయణ, కార్యదర్శి యాదయ్య, భాషమోని రాములు, శ్రీను, తిరుపతయ్య, రమేష్, సత్యనారాయణ, శివ, వంశీ తదితరులు పాల్గొన్నారు.

**రేవల్లి మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్టం లొ ముదిరాజులే మత్స్యకారులు అనే నినాదంతో మొదలయినా ప్రపంచ ముత్యకారుల దినోత్సవం 2014 సంవత్సరం నవంబర్ 21 రోజున ఆవిర్భవించిన తెలంగాణ ముదిరాజ్ మహాసభకు నేటితో దశాబ్దకాలం గడుస్తుంది. ఈ సందర్భం పురస్కరించుకొని పలు గ్రామాలలోని ముదిరాజులు గురువారం దశాబ్ది ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలం లోని తలుపునూరు గ్రామంలో ముదిరాజులు గోడపత్రిక విడుదల చేశారు విడుదల చేశారు. మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కాశన్న మాట్లాడుతూ ముదిరాజులను బీసీ ఏ లో చేర్చాలని, చెరువులు కుంటలపై ముదిరాజులకే పూర్తి అధికారం ఇవ్వాలని, మత్స్య శాఖకు 3000 కోట్లు మత్స్యశాఖ కో-ఆపరేటివ్ సొసైటీకి కార్పొరేషన్ ఫండ్ 1000 కోట్లు మంజూరు చేయాలని, అదేవిధంగా సొసైటీ ఎన్నికలు జరిపి చైర్మన్ పాలకమండలి ఏర్పాటు చేయాలని అన్నారు. రాష్ట్రం లొ కులగణన పూర్తి చేసి జనాభాకు తగిన విధంగా రిజర్వేషన్లలో ముదిరాజుల వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాశన్న వెంట ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు కృష్ణయ్య, కార్యదర్శి నవీన్ కుమార్, ముదిరాజ్ నాయకులు గోవర్ధన్, ఆంజనేయులు, లక్ష్మయ్య, సురేష్, ఆంజనేయులు,లక్ష్మయ్య,నారాయణ, కుర్మయ్య పాల్గొన్నారు.

**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గార్లపాడు గ్రామం నందు ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా గార్లపాడు సొసైటీ అధ్యక్షులు పరుశరాముడు ఆధ్వర్యంలో తెలుగు ముదిరాజ్ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథులు పాల్గొని తెలుగు ముదిరాజ్ జెండాను ఆవిష్కరించిన జోగులాంబ గద్వాల జిల్లా తెలుగు ముదిరాజ్ మత్సకారుల సంఘం అధ్యక్షులు కబీర్ దాస్ నరసింహులు ముదిరాజ్ ఈ కార్యక్రమంలో మత్స్యకార సొసైటీ జిల్లా అధ్యక్షులు పుల్లూరు గోపాల్,జిల్లా ప్రధాన కార్యదర్శి తోట జనార్ధన్, గద్వాల్ తాలూకా అధ్యక్షుడు టిఎన్ఆర్ జగదీష్, గార్లపాడు తిప్పన, మాజీ ఎంపీటీసీ ఆంజనేయులు,జిల్లా ఉపాధ్యక్షులు గోబుర్ శ్రీను,గద్వాల్ తాలూకా ప్రధాన కార్యదర్శి దడవయి నరసింహులు, చాపల చిన్న, ఎల్కూర్ మాజీ ఉపసర్పంచ్ నరసింహులు,టిఎన్ఆర్ అంజి,గద్వాల్ పట్టణ యువజన ప్రధాన కార్యదర్శి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

**మాగనూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసి వేద వ్యాసుని ఫోటోకు పూలమాలలు ఆవిష్కరించి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మత్స్య కార్మిక సంఘం జిల్లా డైరెక్టర్ పుంజనూర్ ఆంజనేయులు మాట్లాడుతూ ముదిరాజుల ను బిసి -డి నుంచి బీసీ- ఏ మార్చడానికి ప్రభుత్వం కృషి చేయాలి. మత్స్యకారుల చెరువులను పరిరక్షించాలని కోరడం జరిగింది. ప్రభుత్వ పథకాలలో ముదిరాజులకు, మత్స్య కార్మికులకు సముచితమైన బడ్జెట్ ని కేటాయించాలి. ముదిరాజ్ యువత అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులు అన్ని రంగాల్లో అభ్యున్నతిని సాధించాలని ప్రతి సొసైటీ మత్స్య సహకార భవన నిర్మాణాలకు ప్రభుత్వం 20 లక్షలు ఆర్థిక సహాయాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమం లో మాగనూరు గ్రామ మత్స్య సొసైటీ డైరెక్టర్లు గడ్డం నరేష్, దండుబసవరాజ్, దండు ఆనంద్,వర్కూరు ఆంజనేయులు, కమిటీ సభ్యులు గన్నెతి మహదేవ్, పుంగనూరు బాలరాజ్, భరత్ కుమార్, బులిమేని రవి, పుంజనూర్ ఆంజనేయులు, బులేమెని పరశు రాం, ఆలంకుంట వాబయ్య, మేకలి రాజు, కడచూర్ సుమన్, పాటిమీద భరత్, టప్ప రమేష్, సుగనోళ్ల ఆంజనేయులు, కోల్పూర్ నర్సింలు, పుర్ర రవి, పి.లక్ష్మికాంత్, మేకల్ వెంకట్, దండు వేణు, ఉజ్జెలి మహదేవ్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు కాంత్ కుమార్ ఆధ్వర్యంలో మత్స్య శాఖ ఆఫీస్ నందు ప్రపంచ మత్స్య దినోత్సవం సంబరాలను అంగరంగ వైభవంగా జరిపారు ఈ కార్యక్రమంలో మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు ఏ కాంత్ కుమార్ గారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో చెరువులు కుంటలుపై సభ్యత్వం కొరకై 18 సంవత్సరాలు నిండిన ప్రతి ముదిరాజ్ సభ్యులకు సభ్యత్వాన్ని ఎలాంటి చిక్కంతో సంబంధం లేకుండా వారి పేరును













నమోదు చేసుకోవాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది అలాగే రైతు బీమా మాదిరిగా మత్స్య కార్మిక భీమను ప్రభుత్వం మత్స్యకారులకు అందించాలని కోరారు అలాగే నారాయణపేట జిల్లాలోని రాష్ట్రంలో నెంబర్ వన్ చేపపిల్లల ఉత్పత్తి కేంద్రంగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు ఇట్టి కార్యక్రమానికి హాజరైనటువంటి అతిథులు నారాయణపేట మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివరెడ్డి జిల్లా డిఎఫ్ఓ రహిమాన్ వైస్ చైర్మన్ కొనంగేరి హనుమంతు, దామరగిద్ద పీ ఏ సి ఎస్ చైర్మన్ ఈదప్ప , ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు సరఫ్ నాగరాజ్ మత్స్య సహకార సంఘం ఉపాధ్యక్షులు నరసింహనాయుడు జిల్లా డైరెక్టర్లు ఆనంద్ రామకృష్ణ హనుమంతు శ్రీనివాస్ ముదిరాజ్ నాయకులు మత్స్య కారులు పాల్గొనడం జరిగింది.

సూర్య
www.suryaa.com
శుక్రవారం
22 నవంబరు 2024

## ఎరువుల దుకాణాల్లో ఏడీఏ ఆకస్మిక తనిఖీ



**బిజినపల్లి మేజర్‌న్యూస్:** ఎరువుల దుకాణాల్లో నాగర్ కర్నూల్ ఏడీఏ గురువారం ఆకస్మీక తనిఖీ చేసి రికార్డులను, ఎరువుల, విత నాల నిల్వలను పరిశీలించి మాట్లాడారు. ప్రతి రైతుకు విక్రయించిన ఎరువులు, విత్తనాలు, క్రిమి సంహారకాల బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలని ఆదేశించారు. కల్తీ విత్తనాలు, కాలం చెల్లిన పురుగుల మందులను విక్రయించినట్లు గుర్తిస్తే సంబంధిత దుకాణందారుడి లైసెన్స్ రద్దు చేయడంతో పాటు క్రిమినల్ చర్యలు తీసుకుంటామన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు సూచించిన ఎరువులను, పురుగుల మందులను మాత్రమే రైతులకు ఇవ్వాలని స్వంతంగా అంటగట్టవద్దని హెచ్చరించారు. లట్టుపల్లి, బిజినేపల్లి తదితర గ్రామాల్లోని ఎరువుల దుకాణాల్లో తనిఖీ చేసినట్లు తెలిపారు.

## తప్పుడు ప్రచారం నమొద్దు రోగులకు నాణ్యమైన భోజనమే

**- ప్రభుత్వ ఆసుపత్రి ఘటన పై స్పందించిన జిల్లా అధికార యంత్రాంగం**

**- రోగులతో కలిసి భోజనం చేసిన జేసీ, జిల్లా అధికారులు**



**మహబూబ్‌నగర్ హెల్త్ మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు అందిస్తున్న భోజనంలో ఎలాంటి లోపం లేదని వారికి నాణ్యమైన భోజనం అందిస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ తెలిపారు. మాగనూరు నుండి చికిత్స నిమిత్తం మహబూబ్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రి కి వచ్చిన విద్యార్థులకు అందించిన భోజనంలో పురుగులు ఉన్నాయనే వార్తలు గురువారం ఉదయం నుండి సోషల్ మీడియాలో దుష్ప్రచారం జరిగిన విషయం తెలిసిందే. ఈ విషయం తెలిసిన వెంటనే జిల్లా అధికార బృందం స్పందించి ఆసుపత్రికి చేరుకుని అక్కడి పరిస్థితి పై ఆరా తీశారు. బయట జరుగుతున్న విషయం పై అక్కడి రోగులతో ఆరాతీశారు. అయితే విద్యార్థులకు అందించిన భోజనంలో ఎలాంటి కల్తీ లేదని, నాణ్యత విషయంలో ఎక్కడ పొరపాటు జరగలేదన్నారు. ఈ సందర్భంగా అక్కడికి చేరుకున్న అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ తో పాటు ఆర్డీవో నవీన్ కుమార్, మహబూబ్ నగర్ తహసీల్దార్ ఘన్సిరాం, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.సంపత్ కుమార్ పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆకస్మిక తనిఖీ

**మదనాపురం మేజర్ న్యూస్ :** మండలం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను



జిల్లా వైద్య %ఙ% ఆరోగ్య శాఖ అధికారి డా. అల్లె శ్రీనివాసులు ఆకస్మి కంగా సందర్శించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఉన్న జనరల్ %ర్రా% రిజిస్టర్, ఇన్పేషెంట్ రిజిస్టర్, డెలివరీ రిజిస్టర్ మరియు హాజరు రిజిస్టర్ లను తనిఖీ చేశారు. అదే విధంగా %ూఎజ% మదనాపూర్ నందు డెలివరీ అయిన బాలింతను పరీక్షించడం జరిగింది. తదనంతరము దుప్పల్లి గ్రామములో జరుగుతున్న మిషన్ మధుమేహ కార్యక్రమములో భాగంగా జరుగుతున్న షుగర్ పరీక్షలు చేసే విధానాన్ని పరిశీలించి, అవసరమైన వారికి కన్ఫర్మేషన్ టెస్ట్ లను నిర్వహించి వారిని డయాబెటిక్ రోగులుగా గుర్తించి, వారికి సరైన మందులు అందించాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో స్థానిక వైద్య అధికారి డా భవాని రెడ్డి, డా. రతన్ కుమార్ వైద్య సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## ప్రభుత్వ స్థలాలను పరిశీలించిన కలెక్టర్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్ :** జిల్లా కేంద్రంలో జిల్లా మహిళా సమాఖ్య భవన నిర్మాణ%శీ% కోసం గురువారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పలు ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు. సింగారం మలుపు దారిలో గల జిల్లా నూతన కలెక్టరేట్ సముదాయం సమీపంలోని స్థల%శీ%తో పాటు డిఆర్డిఓ కార్యాలయ పక్కనున్న స్థలాన్ని రెవెన్యూ అధికారులతో కలిసి ఆమె పరిశీలించారు. జిల్లా మహిళా సమాఖ్య భవన డిజైన్ ఆధారంగా స్థలాన్ని కేటాయించాలని రెవెన్యూ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం డిఆర్డిఓ కార్యాలయం వెనక భాగంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబోయే పెట్రోల్ బంక్ ను కలెక్టర్ పరిశీలించారు.

## దివ్యాంగులు నిరుత్సాహ పడొద్దు : నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ప్రస్తుత కాలంలో దివ్యాంగులమని నిరుత్సాహపడొద్దని, వికలత్వం అనేది శరీరానికే తప్ప మనస్సుకు, ఆలోచనకు కాదని నిరూపించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. డిసెంబర్ 3న ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని గురువారం నాగర్ కర్నూల్ జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో విభిన్న ప్రతిభావంతుల క్రీడా పోటీలకు జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఊపి దివ్యాంగుల క్రీడలను ప్రారంభించారు. డీడబ్ల్యూవో రాజేశ్వరి, సంబంధిత అధికారులు దివ్యాంగులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ట్రై సైకిల్ పరుగు, చేస్, క్యారమ్, షార్ట్ పూట్ ఆటల పోటీలు నిర్వహించగా కలెక్టర్ దివ్యాంగులను ఉత్సాహపరిచేందుకు షార్ట్ పుట్ క్రీడా పోటీల్లో కలెక్టర్ సైతం పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ దివ్యాంగులు ఇతరులకు ఏవిధంగా కూడా తీసిపోకుండా తమ శక్తి సామర్థ్యాలను ప్రదర్శిస్తున్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ప్రతీ ఏడాది డిసెంబర్ మూడో తేదీన జరుపుకుంటారు. క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు, పాల్గొన్న వారందరికీ డిసెంబర్ 3 న జరిగే ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమంలో బహుమతులు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి రాజేశ్వరి, వ్యాయామ ఉపాధ్యాయులు సుభాషిని, జిల్లా దివ్యాంగుల సంఘం సభ్యులు, దివ్యాంగులైన క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## అడిగింది తడువుగా నిధులు ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**- అబద్దాలకు కేరాఫ్ అడ్రస్, కేటీఆర్ హరీష్ రావు - దేవరకద్ర ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి**



**పాలమూరు మేజర్ న్యూస్:** కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలను దృష్టిలో ఉంచుకొని ఘాట్ రోడ్డు నిర్మాణానికి అడిగిందే తడువుగా 110 కోట్లు నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని దేవరకద్ర ఎమ్మెల్యే, మహబూబ్నగర్ డిసిసి అధ్యక్షులు జి మధుసూదన్ రెడ్డి అన్నారు. గురువారం డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేవరకద్ర నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కోసం మరో 170 కోట్లు కేటాయించాలని, మన్యంకొండ దేవాలయ అభివృద్ధి కోసం నిధులు ఇస్తామని చెప్పారని తెలిపారు. పాలమూరు పెండింగ్ ప్రాజెక్టులను కూడా త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారన్నారు. పాలమూరు బిడ్డగా ముఖ్యమంత్రి అయిన వెంటనే ఆరుసార్లు పైగా జిల్లాకు వచ్చారని, మహబూబ్నగర్ కలెక్టరేట్లో జిల్లా అభివృద్ధి కోసం ప్రత్యేక సమీక్ష చేసిన ఘనత రేవంత్ రెడ్డికి దక్కుతుందన్నారు. కోయిల్‌సాగర్, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్,బీమా, నెట్టెంపాడు, సరళ సాగర్ వంటి ప్రధాన ప్రాజెక్టులన్ని కాంగ్రెస్ ప్రభుత్వమే కట్టిందని గుర్తు చేశారు. నిమిషం రెస్టు లేకుండా పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై టిఆర్ఎస్ నాయకులు విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు. తమ ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది గడవకముందే చిన్న హామీలు అమలు చేస్తుందన్నారు. రైతుల సంక్షేమం దృష్టిలో ఉంచుకొని ఇప్పటికే 22 లక్షల మంది రైతులకు 27 రోజుల్లో 18 వేల కోట్ల రుణమాఫీ చేసిందన్నారు. సాంకేతిక కారణాల ఇంకా కొంతమందికి ఇవ్వలేదని, మిగిలిన రైతులకు డిసెంబర్ 9 కల్లా రుణమాఫీ చేస్తామన్నారు. ఒక్క దేవరకద్ర నియోజకవర్గంలోనే 196 కోట్లు రుణమాఫీ చేశామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 7500 కొనుగోలు కేంద్రాలు 15 రోజుల్లో ప్రారంభించింది అన్నారు. ఉచిత కరెం టు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వరికి కనీస మద్దతు ధరతోపాటు క్వింటాలకు 500 బోనస్, 11వేల టీచర్ ఉద్యోగాలు, 19 వేల బదిలీలు, పదోన్నతులు, గ్రూప్స్ పరీక్షలు నిర్వహించడాన్ని హర్షం వ్యక్తం చేసే సంతోషంగా ఉంటే బిఆర్ఎస్ నాయకులు సహించలేకపోతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ నాయకులు అబద్దాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారారని, పాలమూరుకు అన్యాయం చేసిన దుర్మార్గులు అని కెసిఆర్, హరీష్ రావు, కేటీఆర్‌లపై నిప్పులు చెరిగారు. హరీష్ రావు నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్నప్పుడే భూత్పూర్ వద్ద పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు పైలాన్ ప్రారంభించి అభివృద్ధి పనులు విస్మరించారని గుర్తు చేశారు. ఎమ్మెల్యేలకు కనీసం అపాయింట్మెంట్ కూడా ఇవ్వకుండా కెసిఆర్ కుటుంబమే నియంత పాలన చేసిందని ఆరోపించారు. 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో ఉద్యోగాలు ఇవ్వలేదని, 23 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని వివరించారు. ఇప్పటికైనా అబద్దాలు చెప్పడం మానుకోవాలని సూచించారు. సమావేశంలో టిపిసిసి అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి, డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్,మూడా చైర్మన్లు మల్లు నరసింహారెడ్డి, లక్ష్మణ్ యాదవ్, మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం నాయకులు ఫయాజ్, అజ్మత్ అలీ పాల్గొన్నారు.

## నేడు బిసి కమిషన్ ప్రజాభిప్రాయ సేకరణ

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన తరగతుల వారి పరిస్థితులను తెలుసుకోవ డానికి బీసీ కమిషన్ చైర్మన్ ,సభ్యులు ఈనెల 22న మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉదయం 10:00 నుండి సాయంత్రం 4:00 గంటల వరకు ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. నారాయణపేట జిల్లాలోని సమస్త వెనుకబడిన తరగతుల ప్రజానీకం బీసీ కమిషన్ బృందానికి ఆయా కులాల స్థితిగతులపై తమ అభిప్రాయాలను అందజేయవలసినదిగా కోరారు. వ్యక్తులు నమోదుత మరియు నమోదు కాని సంఘాలు తమ వాదనలకు మద్దతుగా తమ వద్ద ఉన్న సమాచారం, సమర్పణలు, అభ్యర్థనలు, సలహాలు, ఆక్షేపణలను కమిషన్ ముందు హాజరై తెలియజేయ వచ్చని అన్నారు. దరఖాస్తు దారులు ధ్రువీకరణ అఫిడవిడ్ రూ.20/- నాన్ జ్యుడీషియల్ స్టాంప్ పేపర్ పై (6) పత్రాలను సమర్పించాలని తెలిపారు. మరిన్ని వివరాలకు ఈ నోటిఫికేషన్‌కు సంబంధించి పూర్తి సమాచారం https://www.telangana.gov.in అనే వెబ్‌సైట్‌పై ప్రకటన లభ్యంగా ఉంటుందని తెలిపారు.

## వడ్ల కొనుగోలు సెంటర్‌లో ఘర్షణ

**- అధికార పార్టీలోని ఇరువర్గాల తోపులాట**



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** వడ్ల కొనుగోలు సెంటర్లను ఐ కేపీ సెంటర్ ద్వారా రైతుల నుండి వడ్ల కొను గోలు ప్రభుత్వం నిర్వహిస్తుండగా గద్వాల మండలం బీరేల్లి గ్రామం లో అధికార పార్టీ కి చెందిన రెండు వర్గాలు వడ్ల కొనుగోలు సెంటర్ లో గొడవకు దిగారు. వడ్ల కొనుగోలు సెంటర్ తమ వర్గానికే ఇవ్వాలని కొనుగోలు సెంటర్ ప్రారంభం కాకుండా ఇరువర్గాలు ఘర్షణ పడ్డారు. గత సంవత్సరం మహిళా సంఘాల వారికే వడ్ల కొనుగోలు సెంటర్ ను ఇచ్చారని, ఈ సంవత్సరం కూడా ఇవ్వాలని కొందరు పట్టు బట్టగా.. రాజకీయ కారణంగానే బీరేల్లి గ్రామ కొనుగోలు సెంటర్ ను ఈ సంవత్సరం వేరే మహిళా గ్రూప్ లకు ఇచ్చారాని గత సంవత్సర మహిళా సంఘాల గ్రూప్ వారు ఆరోపిస్తున్నారు. ఏదేమైనా గద్వాల నియోజకవర్గం లో అధికార పార్టీ లోని నాయకులు రెండు వర్గాలుగా విడిపోవడం తో గ్రామాలలో కూడా రెండు వర్గాలుగా కార్యకర్తలు, నాయకులు విడిపోయి ఆధిపత్య పోరుతో గ్రామాలలో ఘర్షణ వాతావరణం నెలకొంది.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య www.suryaa.com
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల, వడ్డేపల్లి, మానోపాడు
నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి, రూరల్, ఊట్కూర్, గుండుమాల్
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757